

## ఉప ఎన్నికల్లో అడ్డదారుల్లో నెగ్గేందుకు ప్రయత్నించిన

అధికార పార్టీకి గట్టి దెబ్బ..

వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి

08



## ప్రశాంతంగా ఎంపీపీ, ఉప సర్పంచ్ ఎన్నికలు

- అడుగడుగునా భద్రత
- జిల్లా ఎస్పీ రత్న పర్యవేక్షణ
- అవిశ్రాంతంగా 'ఖాకీ'ల విధులు

05


18వ వసంతంలోకి

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం | శ్రీ సత్యసాయి

శనివారం | 29 మార్చి 2025 | పేజీలు 12





'అనంత' వ్యాప్తంగా యథేచ్ఛగా కల్తీ..

# కల్లులో కా చేస్తున్నారు..!

**సహజ దిగుబడికి..**

**అమ్ముతున్న కల్లుకు భారీ వ్యత్యాసం..**

**ప్రజల ప్రాణాలతో చెలగాటం... చేష్టలుడికి చూస్తున్న ఎక్సైజ్ శాఖ అధికారులు..**

**ప్రకృతి వరమైన కల్లును సహజంగా తీసుకుంటే ఆరోగ్య ప్రదాయని. అదే కల్లు కల్తీ అయితే.. అది విషపూరితమని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.**

**నామమాత్రపు దాడులకే పరిమితమా..?**

**అనంతపురం మేజర్ న్యూస్**

ఈదుల ద్వారా ప్రతిరోజు వచ్చే కల్లుకు కొందరు వ్యాపారులు విక్రయిస్తున్న కల్లుకు భారీ వ్యత్యాసం ఉంది. ఆ లెక్కలను ఓసారి పరిశీలిస్తే.. అనంతపురం అర్బన్ ప్రాంతానికి డిమాండ్ కు తగ్గ స్వచ్ఛమైన కల్లు రావడం లేదని తెలిసింది. దీంతో కొందరు వ్యాపారులు ఒక లీటర్ స్వచ్ఛమైన కల్లును కల్తీ చేయడం ద్వారా 10 లీటర్ల కల్లుగా మారుస్తున్నారని సమాచారం. అనంతపురం నగరంలోని 9 షాపులకు గాను రాజీవ్ కాలనీ వద్దనున్న స్టాక్ పాయింట్ కు రోజు 200 బాక్సులు వస్తున్నాయి. ఒక్కో బాక్స్ లో 12 బాటిల్ ల చొప్పున 2,400 బాటిల్స్ వస్తున్నాయి. రూ. 40, రూ.50 రూపాయలు

మిగతా 4లో



# ఘనంగా రంజాన్ ఇఫ్తార్ విందు

**పాల్గొన్న జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ**

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్:** అనంతపురం నగరంలోని సాయినగర్ 8వ క్రాస్ లో ఉన్న అంబేద్కర్ భవన్ లో శుక్రవారం సాయంత్రం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ వెల్ఫేర్ శాఖ ఆధ్వర్యంలో రంజాన్ ఇఫ్తార్ విందు - 2025 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డిఆర్ఓ ఏ.మాలోల, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం సన్మార్గానికి మారుపేరని, జిల్లాలోని ముస్లిం సోదరసోదరీమణులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

మిగతా 2లో

**ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి**

**అక్రమ నిర్మాణాలను సక్రమం చేస్తుందెవరు..?**

**పుట్టగొడుగుల్లా కారు షెడ్లు**

**ఫంక్షన్ హాళ్లకు అనుమతులు నిల్**

# విచ్చల విడిగా అక్రమ నిర్మాణాలు

**పామిడి, మేజర్ న్యూస్ :**

ఇష్టారాజ్యంగా ఎటువంటి సెట్ బ్యాగ్స్ లేకుండా అక్రమంగా పెంట్ హౌస్లు, సెల్లార్లను నిర్మిస్తూ వక్రమార్గంలో సక్రమంగా మార్చుకుంటున్నారు. దీనితో నివాసగృహాలుకు అనుమతులు తీసుకొని ఏకంగా షాపింగ్ కాంప్లెక్స్, ఫంక్షన్ హాళ్లు నిర్మిస్తున్నారు. మరివీరికి అధికారులు అండనా లేక స్థానిక నాయకుల అండనా తెలియదు గానీ రెండు అంతస్తుల అనుమతితో నాలుగు అంతస్తులు యథేచ్ఛగా నిర్మిస్తున్నారు. ఏ ఒక్క అక్రమ కట్టడంపై చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. పట్టణంలో కంటికి కనబడేలా యథేచ్ఛగా అక్రమంగా అంతస్తులు నిర్మిస్తున్నా అధికారులు వారిపై ఎటువం టి చర్యలు తీసుకోవడం లేదు.

మిగతా 3లో



**పట్టణంలో పంచాయతీ అధికా రుల నిద్రావస్థకు కుంభకర్ణుడు సైతం కంగుతింటున్నాడు. పంచాయతీలో అక్రమ కట్టడా లు విచ్చలవిడిగా నిర్మిస్తున్నా పంచాయతీ అధికారులు కన్నెత్తిచూడడం లేదు. పట్టణంలోని పలు అనధికార వెంచర్లు, బఫర్ జోన్లలో నిర్మిస్తున్న అనుమతులు లేని అక్రమ నిర్మాణాలే ఇందుకు నిదర్శనంగా నిలుస్తున్నాయి.**

పట్టణ పరిధిలో అక్రమ కట్టడాలు విచ్చలవిడిగా జరుగుతున్నా వాటిని అడ్డుకునే నాథుడే కరువయ్యారు. ప్రభుత్వ నిబంధనలను పాతర వేసే విధంగా చిన్న చిన్న ప్లాట్లలో భారీ కట్టడాలను ప్రమాదకరంగా నిర్మిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. పంచాయతీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారనడంలో ఎటువంటి సందేహం లేదు.





# పుట్టపర్తి కాస్తా.. చెత్తపర్తి అయ్యిందా?

- మున్సిపల్ కమిషనర్ 'ప్రహ్లాదుని' లీలలెన్నో?
- తడి చెత్త.. పొడి చెత్త అమలు ఎక్కడ?
- ఇలాగైతే 'స్వచ్ఛాంధ్ర' ఎలా సాధ్యం?
- బాబా శతజయంతి వేళ.. దర్శనమిస్తున్న చెత్తకుప్పలు
- మూలనపడ్డ పది చెత్త సేకరణ ఆటోలు
- దాతలు ఇచ్చిన డస్ట్ బిన్స్ మాయం..
- అడుగడుగునా కమిషనర్ నిర్లక్ష్యమే...

(శ్రీ సత్యసాయి జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ )

భగవాన్ శ్రీ సత్య సాయిబాబా శత జయంత్యుత్సవాల వేళ.. పుట్టపర్తిని కాస్త.. చెత్తపర్తిగా మార్చిన నిర్వాకం మున్సిపల్ కమిషనర్ ప్రహ్లాదకే దక్కుతుంది.

04

## షీల్డ్ టెండర్లకు పంచాయితీ పాలకవర్గం ఆమోదం



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మేజర్ గ్రామపంచాయితీ ఆదాయాన్ని సమకూర్చే అంశాలకు నిర్వహించిన షీల్డ్ టెండర్లకు పంచాయతీ పాలకవర్గం తమ ఆమోదం తెలిపారు. శుక్రవారం సర్పంచ్ మీనుగ లలిత అధ్యక్షతన పంచాయితీ అత్యవసర సమావేశం నిర్వహించారు. గత బుధవారం ఖరారైన సీల్డ్ టెండర్ల వివరాలను పంచాయతీ గౌరవ సభ్యులకు సిబ్బంది చదివి వినిపించారు . ప్రభుత్వం నిర్దేశించిన అప్ సెట్ ప్రైస్ ధర రూ.41,12,625లు కాగా సీల్డ్ టెండర్ల నుంచి రూ.41,20,300లు వచ్చినట్లు వెల్లడించారు. షీల్డ్ టెండర్లు నిర్వహించిన ఐదు అంశాల నుంచి రూ.7,675ల ఆదాయం సమకూరి నట్లు తెలిపారు. అత్యవసర సమావేశానికి హాజరైన పంచాయితీ గౌరవ సభ్యులు షీల్డ్ టెండర్లను ఆమోదిస్తున్నట్లు తీర్మానించారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్, సిబ్బంది పాల్గొన్నారు.

## భారత తోటల యాజమాన్య సంస్థ ప్రతినిధులచే...

### రైతు ఉత్పత్తి దారులసంఘాల రైతులకు శిక్షణా కార్యక్రమం




**కూడేరు మేజర్ న్యూస్:** స్థానిక మండల కేంద్రం కూడేరు రైతు భరోసా కేంద్రము నందు శుక్రవారం భారత తోటల యాజమాన్య సంస్థ,ఐఐపీఎం ,బెంగళూర్ కు చెందిన సహచర అధ్యాపకులు డాక్టర్ నరేంద్రన్,రసూల్ పాల్గొని రైతులకు తాము పండించిన పంటలకు మార్కెటింగు మెలుకువలు గురించి వివరించారు.రైతులు తాము పండించిన పంటలకు నేరుగా మార్కెట్లలో మధ్యవర్తుల ద్వారా అమ్మకుండా, రైతు ఉత్పత్తి సంఘాల ద్వారా తమ వ్యవసాయ ఉత్పత్తులను సంఘ సభ్యుల సమిష్టిగా గ్రేడింగ్, బ్రాండింగ్, వాల్యూ ఎడిషన్ మొదలైన ఆధునిక మార్కెటింగ్ విధానాలు అవలభించి అమ్మకాలు జరిపితే తమ వ్యవసాయ ఉత్పత్తు లను మధ్యవర్తుల ద్వారా కాకుండా నేరుగా వినియోగ దారులకు అమ్మకాలు చేస్తే గణనీయమైన లాభాలు పొందవచ్చని ఇందుకు ఉదాహరణగా విశాఖ పట్నం జిల్లాలోని, ఏజన్సీ ప్రాంతాలైన అరకు, చింతపల్లి లోని గిరిజన రైతు ఉత్పత్తి సంఘాలు గిరిజన రైతులు తాము పండించిన కాఫీ పంటను పై మెలుకువలు పాటించి యూరప్, అమెరికా లాంటి దేశాలకు ఎగుమతి చేసి లాభాలు పొందు తున్నారని తెలియచేసారు. ఈ శిక్షణా కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి విజయకుమార్,వ్యవసాయ విస్తరణ అధికారి శైలజ, కార్డు ఎఫ్ పి ఓ చైర్మన్ నిర్మల, వి హెచ్ ఏ రాజకుమార్ ఎఫ్ పి ఓ సంఘ రైతులు తెలుగుదేశం పార్టీ రైతు విభాగం నాయకులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా సాకే శైలజనాథ్ జన్మదిన వేడుకలు



**బుక్కరాయసముద్రంమేజర్ న్యూస్ :** మండల కేంద్రం లోని సొసైటీ ఆవరణములో వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద మాజీ మంత్రి వైఎస్ఆర్సిపి నేత సాకే జన్మదిన వేడుకలు పార్టీ శ్రేణులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నీలం భాస్కర్ సర్పంచులు పార్వతి,శ్రీనివాస్ రెడ్డి,వెంకట్ రెడ్డి ముత్యాల శ్రీనివాసలు,పెదకొండయ్య,అన్నేరి ఆదినారాయణ,కాటమయ్య, పూల నారాయణస్వామి శ్రీనివాస్, చికెన్ నారాయణస్వామి, లక్ష్మీనారాయణ, నిమ్మల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బుక్కరాయసముద్రం మండలం నీలారెడ్డిపల్లి గ్రామంలో శనివారం నాడు జరుగును. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతి థిగా శింగనమల శాసనసభ్యురాలు బండారు శ్రావణి శ్రీ పాల్గొంటారని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి ప్రకటన చేసారు.

# ఘనంగా రంజాన్ ఇఫ్తార్ విందు

▸▸ మొదటి పేజీ తరువాయి

ఈ మాసంలో ఎంతో భక్తిశ్రద్ధలతో, చిత్తశుద్ధితో ముస్లిం సోదరసోదరీమణులు ఉపవాసాలు చేస్తారని, తద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక దృఢత్వం కూడా పొందుతారన్నారు. ఉపవాస దీక్ష చేస్తూ కుటుంబ సభ్యులు, అన్నదమ్ములు, అందరికీ మంచి జరగాలని ప్రార్థిస్తారన్నారు. దానధర్మాలకు ప్రతీకగా రంజాన్ మాసం నిలుస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం మైనార్టీల సంక్షేమ కోసం కృషి చేస్తోందన్నారు. ముస్లిం సోదరులు ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి వేగంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ సందర్భంగా శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ మాట్లాడుతూ ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. తమ కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక ముస్లిం సోదరుల సంక్షేమానికి, వారి అభివృద్ధికి ఎంతో కృషి చేస్తోందన్నారు.

అంతకుముందు ముస్లిం సోదరులు ఇఫ్తార్ ఉపవాస దీక్ష విరమించి నమాజ్



ప్రార్థనలు చేశారు. ముస్లిం సోదరులతోపాటు జిల్లా కలెక్టర్ నమాజులో పాల్గొన్నారు. అనంతరం ముస్లిం సోదరులకు జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, జాయింట్ కలెక్టర్ స్వయంగా వడ్డించారు. తదనంతరం వారు ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కేశవ నాయుడు, డిఎండబ్ల్యూఓ రామసుబ్బారెడ్డి, బీసీ కార్పొరేషన్ ఈడీ సుబ్రహ్మణ్యం, తహసిల్దార్ హరికుమార్, క్రిస్టియన్ కార్పొరేషన్ అధికారి మధుసూదన్, వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్ రహీం అహ్మద్, జిజిహెచ్ అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారాం, డివిఎంసి మెంబర్ ఎంఎండి ఇమామ్, ముస్లిం మత పెద్దలు మౌలానా హరుణ్ రషీద్, మౌలానా హరుణ్ అష్రఫీ, మౌలానా ముల్లా మహమ్మద్ జైద్, హఫీజ్ గులాం రసూల్, రిటైర్డ్ ఎస్పీ షేక్షావలి, ఇతర ముస్లిం మత పెద్దలు, ముస్లింలు, తదితరులు పాల్గొన్నారు.

## బైలాజికల్ సైన్స్ పరీక్షకు ఐదు మంది గైర్హాజరు

### మండల విద్యాశాఖ అధికారి మహమ్మద్ గౌస్



**కూడేరు మేజర్ న్యూస్ :** కూడేరు మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత, పాఠశాల కేజీవీబీ బాలికల పాఠశాల, రెండు పరీక్ష కేంద్రాలకు గాను శుక్రవారం 306 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా ఐదు మంది విద్యార్థులు గైర్హాజరు అయినట్లు మండల విద్యాశాఖ అధికారి తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 200 మంది విద్యార్థులకు గాను 197 మంది హాజరైనట్లు తెలిపారు, కెసివిపి పాఠశాలలో 106 మంది విద్యార్థులకుగాను 104 మంది విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు, శుక్రవారం పరీక్షలు చాలా పకడ్బందీగా నిర్వహించినట్లు తెలిపారు, విద్యార్థులు ఎలాంటి సెల్ఫోన్లు , ఎలక్ట్రానిక్ పరికరాలు, పరీక్ష కేంద్రాలకి తీసుకురానీకుండా పోలీస్ సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించినట్లు తెలిపారు, పరీక్షా కేంద్రాల పరీక్షల ప్రాంతాల్లో 144 సెక్షన్ అమల్లో ఉంచినట్లు తెలిపారు, ఎండ వేడిమి దృశ్య విద్యార్థులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు మెడికల్ సిబ్బందిని అప్రమత్తంగా ఉంచినట్లు తెలిపారు, కూడేరు సిఐ రాజు ప్రతిష్టమైన బందోబస్తు నిర్వహించారు.

## పౌరహక్కులపై అవగాహన సదస్సు నిర్వహించిన తాసిల్దార్ మునివేలు, ఎస్ఐ గురు ప్రసాద్ రెడ్డి



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్క వ్యక్తి పౌర హక్కుల గురించి అవగాహన కలిగి కలిగి ఉండాలన్న తాసిల్దార్ ముని వేలు ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి సంయుక్తంగా పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని దొడగట్టలో అంబేద్కర్ కాలనీలో పౌర హక్కుల పై ప్రజలతో మమేకమై వాళ్లకున్న సమస్యల గురించి చర్చించారు. ఈ సందర్భంగా సమాజంలో నడుచుకోవాల్సిన చట్టాలపై అవగాహన కల్పించి, ఉండాలని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ ఓ ఆర్ డి యోగానంద , మండల కన్వీనర్ హనుమంత్ రెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ రామాంజనేయులు, పలువురు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బియ్యం కార్డులో లబ్ధిదారులు తప్పనిసరిగా ఈకేవైసీ చేయించుకోవాలి

### : తహసిల్దార్ షర్మిల



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలంలోని బియ్యం కార్డు ఉన్న లబ్ధిదారులందరూ తప్పనిసరిగా ఈకేవైసీ చేయించుకోవాలని తహశీల్దారు షర్మిల సిఎస్డిటి బాషా తెలిపారు. మండల వ్యాప్తంగా 37,604 రేషన్ కార్డ్ లోనీ సభ్యులుండగా ఇప్పటి వరకు 33,616 మంది ఈకేవైసీ చేసుకున్నారని ఇంకా 3988 మంది రేషన్ కార్డులోని సభ్యులు ఈకేవైసీ చేయించుకోవాలని తెలిపారు. వేలిముద్రల పడని చిన్నపిల్లల తమ దృష్టికి తీసుకు వస్తే ఆన్లైన్లో నమోదు చేస్తామన్నారు. ప్రభుత్వం ఈ నెలాఖరు వరకు గడవు ఇచ్చిందని ఈ సమయం లోపల ఈకేవైసీ చేయించుకోకపోతే వారికి బియ్యం పంపిణీ నిలుపదల చేస్తామన్నారు. లబ్దిదారులు గడువు లోగ ఈకేవైసీ చేయించుకోవాలని తహశీల్దారు షర్మిల సుచించారు.

## క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడితే కఠిన చర్యలు : సీఐ




**కనేకల్లు, మేజర్ న్యూస్ :** ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ జరుగుతున్న ఈ నిమిత్తంలో ఎవరైనా సరే బెట్టింగ్లకు పాల్పడిన వారి పైన కఠిన చర్యలు తప్పవని సిఐ వెంకటరమణ, ఎస్ఐ నాగ మధు తెలిపారు. ఈ సందర్భముగా సిఐ వెంకటరమణ, ఎస్సై నాగ మధు మాట్లాడుతూ కనేకల్ మండల వ్యాప్తంగా క్రికెట్ బెట్టింగులకు పాల్పడుతున్న వారి పైన పోలీసు వారు ప్రత్యేకంగా నిఘా పెడుతున్నదని తెలిపారు. గతంలో బెట్టింగులకు పాల్పడిన వారి వివరాలను సేకరిస్తున్నామని అలాగే ఆన్లైన్ ద్వారా బెట్టింగ్లకు పాల్పడిన పలుచోట్ల గుంపులు గుంపులుగా కూర్చుని ఉన్న గుంపులుగా నిలబడి సెల్లు చూస్తూ గట్టిగా శబ్దాలు చేస్తూ క్రికెట్ పైన బెట్టింగ్స్ వేస్తున్న అలాంటి వారి పైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే కుటుంబ సభ్యులు తమ బిడ్డలు కానీ పెద్దలు కానీ క్రికెట్ బెట్టింగలు ఆడుతున్నారని తెలిసిన లేదా సమాచారం విన్న వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్కు వచ్చి ధైర్యంగా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. క్రికెట్ బెట్టింగ్ వల్ల అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని తెలిపారు. అంతేకాకుండా క్రికెట్ బ్యాటింగ్లో డబ్బులు పోగొట్టుకొని అనేక మంది సూసైడ్ చేసుకుంటున్నారని తల్లిదండ్రులు ఈ విషయం గుర్తించాలి. ఇది తప్పు అని వారికి తెలిసేలా హెచ్చరించాలి పెద్దలు, ఒకవేళ క్రికెట్ బెట్టింగ్లు నిర్వహిస్తున్న వారి సమాచారం పోలీసులకు ఇచ్చిన వారి వివరాలను చాలా గోప్యంగా ఉంచుతామని పోలీసులు తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఎవరైనా ఫోన్ చేయదలచిన వారు ఈ ఫోన్ నెంబర్లకు 100 /112 మరియు కనేకల్ పోలీస్‌స్టేషన్‌కి సమాచారం అందించవలసినదిగా సిఐ వెంకటరమణ, ఎస్ఐ నాగ మధు తెలిపారు.

## పంట సాగు చేస్తున్న ప్రతి రైతు భూసార పరీక్షలు ఖచ్చితం

### - భూసార పరీక్షలతో దిగుబడులు

### - రైతులకు అవగాహన కల్పించిన వ్యవసాయ శాఖ అధికారులు



**తాడిపత్రి మేజర్ న్యూస్ :** పంట సాగు చేస్తున్న ప్రతి రైతు భూసార పరీక్షలు ఖచ్చితంగా చేయించుకోవాలని తాడిపత్రి వ్యవసాయ శాఖ అధికారి మహిత కిరణ్ సూచించారు. మండలంలోని రైతు భరోసా కేంద్రంలో శుక్రవారం భూసార పరీక్షలపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీనాథ్ రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రతి రైతు ఖచ్చితంగా పండించే నేలలోని మట్టిని పరీక్ష చేసి దానిలో ఉన్న పోషకాల విలువను తెలుసుకోవాలని సూచించారు. దీని వలన పంటకు మనం అందించే ఎరువులను తగిన మోతాదుల్లో అందించవచ్చన్నారు. తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించవచ్చని అన్నారు. అదేవిధంగా మట్టి పరీక్షకు సంబంధించి మట్టిని ఏ విధంగా సేకరించాలో కూడా రైతులకు అవగాహన కల్పించారు.

## ఆకట్టుకున్న సత్యహరిచంద్ర పౌరాణిక నాటకం – ప్రభుత్వ సుజనాత్మక సమితి,భాష సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో గొప్ప ఉచిత నాటక ప్రదర్శనం

**గార్లదిన్నె మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కొప్పులకొండ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వ సృజనాత్మక భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో గురువారం రాత్రి నిర్వహించిన సత్యహరిశ్చంద్ర అను గొప్ప ఉచిత రంగస్థలం పౌరాణిక నాటక ప్రదర్శన ప్రజలను ఎంతగానో ఆకట్టు కొని రమ్మింపచేసినది. తెలుగు భాషా పటుత్వం, సాంప్రదాయాలు, కట్టుబాట్లు, రంగస్థలపౌరాణికం, దినదినమూ కనుమరుగౌతున్న తరుణంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం బీద కళాకారుల సహాయార్థమై ఉచిత రంగస్థల పౌరాణిక నాటకాలు మంజూరు చేసినది. అందులో భాగంగా పామిడి స్వరరాగ నాటక కళా సమితి ఉచిత శిక్షణాలయంకు రెండు నాటకాల మంజూరు చేయగా అందులో భాగంగా కొప్పులకొండ గ్రామంలో గురువారం రాత్రి 9 గంటల నుంచి 4 గంటల



వరకు ప్రదర్శించిన సత్య హరిశ్చంద్ర నాటకం చూపరులను ఎంతగానో ఆకట్టుకుని రమ్మింపచేసింది. ఇందులో నరహరి దేవరాజు రమణమూర్తి పుంజా కృష్ణారావు ఆంటోని నారాయణరెడ్డి మస్తాన్, సుధాకర్ సుబ్బన్న,అనిత కుమారి నాగవేణి తదితరులు పోటాపోటీగా వారి వారి మధురగాన, నటనాచాతుర్యాన్ని ప్రదర్శించగా ఆంజనేయరాజు దేవరాజు ఆనంద్ శివకృష్ణ సంగీత వాయిద్యాలు అంధించారు.ప్రభుత్వం పేదకళాకారులకు ఇలాంటి నాటకాలు మరిన్ని మంజూరు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## విలేజ్ హెల్త్ క్లినిక్ ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపీడీఓ భాస్కర్

**అడ్రస్ లేని హాజరు పట్టిక మూమెంట్ రిజిస్టర్**

**విలేజ్ హెల్త్ క్లినిక్‌లో అంతంత మాత్రమే వైద్య సేవలు**

**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండల కేంద్రంలోని విలేజ్ హెల్త్ క్లీనిక్‌ని శింగనమల ఎంపీ డీఓ భాస్కర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈసందర్బంగా ఎంపీడీఓ భాస్కర్ మాట్లాడుతూ శింగనమల ఎమ్మె ల్యే బండారు శ్రావణిశ్రీ ఆదేశాల మేరకు విలేజ్ హెల్త్ క్లీనిక్ ని తనీఖీ చేసినట్లు తెలియజేశారు. హెల్త్ క్లినిక్ లో సిబ్బంది తప్పులు బయట పడతాయని హాజరు పట్టిక గానీ మూమెం ట్ రిజిష్టర్ కానీ అడ్రస్ లేకుండా చేశారని తెలిపారు. శింగనమల విలేజ్ హెల్త్ క్లీనిక్ లో వైద్య సిబ్బంది ఎవరు లేరని ఇద్దరు ఆశా కార్యకర్తలు మాత్రమే వున్నారని మీరు విధులకు హాజరు కాలేదని ప్రశ్నించగా తాము తాండా గ్రామంలో డ్రైడే ఫ్రైడేలో ఉన్నానని తెలిపారు. అయితే తాండా గ్రామంలో డాక్టర్ శంకర్ నాయక్ ఉన్నారా అని ఆ గ్రామానికి చెందిన ఉపాధి హామి సిబ్బందికి ఫోన్ చేసి అడగామని అయితే వైద్యసిబ్బంది కార్యక్రమంలో ఉన్నారని డాక్టర్ శంకర్ నాయక్ లేరని చెప్పారని ఎంపీడీఓ తెలియ జేశారు. గతంలో కూడా తరిమెల వైద్యశాలను తనిఖీ చేయగా ఆరోజు కూడా డాక్టర్ శంకర నాయక విధులకు గైరాజర్ అయ్యారని ఆవిషయం హాజర్ రిజిస్టర్లో రాసినట్లు ఎంపీడీఓ తెలియజేశారు. వైద్య



అధికారులే విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తే ప్రజలకు వైద్యం ఎలా అందుతుందని ఆయన మండిపడ్డారు. విలేజ్ హెల్త్ క్లినిక్ లో వైద్య సేవలు అంతంత మాత్రమే... శింగనమల విలేజ్ హెల్త్ క్లినిక్ లో వైద్య సేవలు అంతంత మాత్రమే అందు తున్నట్లు తెలుస్తోంది. ఈ విషయం కాస్త శింగన మల ఎంపీడీఓ తనిఖీ చేయగా అసలు విషయాలు బయటకు వచ్చాయని చెప్పవచ్చును. అసలు సిబ్బంది ఎవరు ఇక్కడ అందుబాటులో లేకపోగా బీపీ, షుగర్ పరీక్షించే మిషన్లు కూడా లేవు. పరీక్షించే మిషన్లు ఎక్కడా అని సిబ్బందిని ఎంపీడీఓ ప్రశ్నించగా బయటకు తీసుకెళ్లారని సిబ్బంది సమాధానం చెప్పారు. బీపీ, షుగర్ మిషన్లు కూడా లేకపోతే ఇక్కడ మీరేం పనిచేస్తున్నారని వైద్య సిబ్బందిపై ఆయన మండిపడ్డారు. కొన్ని మెడిసన్ సమయం దాటి పోయిన వాటిని ఎందుకు వుంచారని అన్నారు. అసలు నిజాలు బయటపడ కుండా హెల్త్‌క్లినిక్‌లో హాజరుపట్టిక కానీ మూమెంట్ రిజిష్టర్ కానీ కనిపించకుండా మటు మాయం చేశారని ఎంపీడీఓ తెలియజేశారు. మిగతా సిబ్బంది ఎక్కడా అని ప్రశ్నిస్తే సర్వేలు,పరీక్షలు అని చెబుతున్నారని అన్ని విషయాలు తీసుకుని శింగనమల ఎమ్మెల్యే శ్రావణిశ్రీకి, జిల్లా వైద్య అధికారులకు నివేదిక పంపిస్తానని తెలియజేశారు.

## విచ్చల విడిగా అక్రమ నిర్మాణాలు




దీంతో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండిపడు తోంది. అధికారుల్లో కొంత మంది అక్రమ నిర్మాణాలకు వంతుపాడుతు న్నారు. అక్రమ కట్టడాలను ఎలా సక్ర మం చేసుకోవాలో పంచాయతీ సిబ్బందే సలహాలు ఇస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు పట్టణంపై దృష్టి సారించి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ అక్రమంగా నిర్మిస్తున్న కట్టడాలను అడ్డుకోక పోతే పట్టణంలో పుట్టగొడుగుల రాబోయే రోజుల్లో మరెన్నో నిర్మాణాలు జరిగే అవకాశం ఉంది అని పామిడి పట్టణ ప్రజలు భావిస్తున్నారు.

**పుట్టగొడుగుల్లా కారు షెడ్లు :** పట్టణంలో పుట్టగొడుగుల్లా కారు షెడ్లు వెలుస్తున్నాయి. ఎలాంటి ప్రమాణికాలు పాటించకుండా నిర్మాణాలు చేపట్టి సొమ్ము చేసుకుంటున్నారు. ఖాళీ జాగా కనప డితే చాలు ఆ స్థలంలో రేకులతో షెడ్లు నిర్మించి కారు పార్కింగ్కు రెంటుకు ఇచ్చేస్తున్నారు. ఒక్కొక్క కారుకు రూ. 2వేలు నుంచి రూ. 3వేలు వరకూ వసూళ్లు చేస్తూ జేబులు నింపుకుంటున్నారు. ఆ షెడ్లలో కనీస సౌకర్యాలు సైతం లేకుండా మూడు పువ్వులు ఆరు కాయలుగా కలెక్షన్లు చేస్తున్నారు. కేవలం రూ.ఒక లక్ష ఖర్చు చేసి కారు షెడ్డు నిర్మించి నెలకు వేలల్లో సొమ్ము చేసుకుంటున్నా రు. ఇలాంటి కారు షెడ్లు పామిడిలో పదికి పైగానే ఉన్నాయి. ఈ కారు షెడ్లు ద్వారా పంచాయ తీకి ఒక్క రూపాయి కూడా ఆదాయం చేకూరడం లేదు.

**అనుమతులు లేని ఫంక్షన్ హాళ్లు :** పట్టణంలో ఫంక్షన్ హాళ్లు నిర్మాణాలు జోరందుకుంటున్నాయి. పాత రేకుల షెడ్డునే ఫంక్షన్ హాలుగా రీ మోడలింగ్ చేసి రూ. లక్షలు గడిస్తున్నారు. ఈ ఫంక్షన్ హాలులో కనీస భద్రత పరిమాణాలు సైతం పాటించలేదన్న ఆరోపణలు లేకపోలేదు. ఫంక్షన్ హాలు ముందు మాత్రం ఎలివేషన్ ఆకర్షణీ యంగా నిర్మించి ప్రజలను బురిడి కొట్టిస్తున్నారు. పంటపొలాల్లో గ్రామానికి కిలోమీటర్ దూరంలో మరో ఫంక్షన్ హాలు నిర్మాణం జరుగుతోంది. అయితే ఈ ఫంక్షన్ హాళ్లకు పంచాయతీ అనుమతులు అరకొరగానే ఉన్నాయి. అహుడా పరిధిలో ఉన్నప్పటికీ ఆ తరహాలో అనుమతులు లేకపోయినా ఫంక్షన్ హాళ్లకు ధరలు మాత్రం అదేస్థాయిలో ఉండడం విశేషం. ఇలా అమాయకపు ప్రజల నుంచి అక్రమంగా డబ్బులు దండుకుంటూ జేబులు నింపుకుంటున్నారు.

### నోటీసులు జారీ చేశాం

**- ఎం గోపాల్, ఈఓ, పామిడి.**



పంచాయతీ పరిధిలో అక్రమంగా నిర్మిస్తున్న కట్టడాలకు నోటీసులు జారీ చేశాం. నోటీసులకు స్పందించకుంటే చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు వెనకాడం. ఇప్పటికే భవనాలకు, ఫంక్షన్ హాళ్లకు హెచ్చరిక చేశాం. త్వరలోనే పంచాయ తీ ఆదాయానికి తగిన చర్యలు తీసుకుంటాం.

## ముస్లిమ్ మైనార్టీ ల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు**

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముస్లిం మైనారిటీల సంక్షేమానికి తెలుగుదేశం ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు అన్నారు. రంజాన్ మాసం సందర్భంగా రాయదుర్గం పట్టణంలోని అజీజియా షాది మహల్ లో ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు శు క్రవారం ఉపవాస దీక్షల విరమణ అనంతరం మైనార్టీలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం మనోభావాలు దెబ్బతినకుండా వారి అభివృద్ధి సంక్షేమానికి టీడీపీ ప్రభుత్వం ద్వారా కృషి చేస్తున్నామన్నారు. ముస్లిం సహోదరులు ఎంతో ప్రతిష్టాత్మకంగా ఉపవాస దీక్షలు చేపట్టి దైవ జ్ఞానాన్ని పెంపొందించడం ఆధ్యాత్మికంగా



మంచిద న్నారు. రంజాన్ మాసమంతా ఎంతో దీక్షతో ఉపవాసాలు చేపట్టి దైవభక్తిని పెంపొందించడమే కాకుండా ఆరోగ్య పరిరక్షణ సంరక్షించుకోవడం అభినందనీయమన్నారు. మన దేశంలో ముస్లింలు , మైనార్టీలు ,హిందువులు ఐక్యతతో అన్యోన్యంగా సోదర భావంతో మెలుగుతున్నారని తెలుపడానికి సంతోషిస్తున్నామన్నారు. మరో మూడు రోజుల్లో రంజాన్ మాసం ముగుస్తున్న తరుణంలో ప్రతి ముస్లిం సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో యువనాయకుడు పాటిల్ అజయ్ , ఇతర టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## తాగునీటి ట్యాంకు శుభ్రం



**ఉరవకొండ, మేజర్ న్యూస్:** గ్రామంలో ప్రజలకు ఎటువంటి రోగాలు రాకుం డా రక్షిత మంచినీటిని అందించేందుకు చర్యలు చేపడుతున్నట్లు రాయంపల్లి పంచాయతీ కార్యదర్శి వసికేరి మహేష్ తెలిపారు. మండల పరిధిలోని రాయంపల్లి గ్రామంలో శుక్రవారం పంచాయితీ కార్యదర్శి తాగునీటి ట్యాంకు శుభ్రం చేయించారు. ట్యాంకులో ఉన్న నీటిని పూర్తిగా బయటికి తొలగించి బ్లీచింగ్ పౌడర్ వేసి శుభ్రం చేయిం చారు. లోపలి భాగాన్ని పూర్తిగా వైట్ వాష్ చేయించారు. అనంతరం క్లోరినేషన్ చేయించి గ్రామానికి తాగునీటిని సరఫరా చేశారు. ప్రజలకు ఎలాంటి కాలానుగుణ వ్యాధులు సోకకుండా తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించినట్లు పంచాయితీ కార్యదర్శి వశికేరి మహేష్ తెలిపారు. గ్రామ ప్రజలు నీటిని వృధా చేయకుండా అవసరమైనంత మేరకు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## హుండీ ఆదాయం లెక్కింపు



**పామిడి, మేజర్ న్యూస్:** పట్టణంలోని భోగేశ్వర స్వామి ఆలయం హుండీలను శుక్ర వారం దేవాలయశాఖ అధికారు లు, అర్చకులు, భక్తులు లెక్కించా రు. ఉరవకొండ దేవాలయశాఖ ఇన్స్పెక్టర్ రాణి, మండల ఆలయాల కార్యనిర్వహణాధికారి క్రిష్ణయ్య ఆధ్వర్యంలో 2024 మార్చి 21 నుంచి 28వ తేదీ వరకూ హుండీలలో వచ్చిన నగదును లెక్కిం చారు. ఈ ఏడాది ఆలయానికి రూ.1,62,479లు ఆదాయం వచ్చినట్లు క్రిష్ణయ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు రాముస్వామి, చం ద్రమౌళి, భక్తులు మురళీధర్ గుప్తా, పీ సురేష్ కుమార్, నారాయణమూర్తి, వెంకట రాముడు, గణేష్, మల్లికార్జున, డీ పవన్ కుమార్, మంగమ్మ, పార్వతమ్మ తదిత రులు పాల్గొన్నారు.

## విందులో పాల్గొన్న ఎమ్మెల్యే జేసీ



**తాడిపత్రి మేజర్ న్యూస్:** పట్టణంలోని వికాస్ స్కూల్ సమీపంలో ఉన్న ఫతా మసీద్ శుక్రవారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి పాల్గొన్నారు. మసీదు నందు మత పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఉపవాస దీక్ష విరమణ ముస్లిం సోదరులకు విందు అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసం ఎంతో పవిత్రమైందని, మత సామరస్యానికి ప్రతీకగా నిలిచేదన్నా రు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలు

**31మంది విద్యార్థులు పరీక్షకు గైర్హాజరు**

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** నియోజకవర్గ మండల కేంద్రంలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు కొనసాగుతున్నాయి. విద్యార్థులు శుక్రవారం వ్రాసిన జీవశాస్త్రం పేపర్ 2 పరీక్ష సజావుగా జరిగింది. పబ్లిక్ పరీక్షలు 5 పరీక్ష కేంద్రాల్లో జరుగుతుండగా 1243మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 1212మంది హాజరయ్యారు. 31మంది విద్యార్థులు గైర్వాజరయ్యారు. ఎస్.కె ప్రభుత్వ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రానికి 250 మంది విద్యార్థులకు గాను 243 మంది హాజరయ్యారు. మిగిలిన 7మంది పరీక్షలకు హాజరు కాలేదు. జిల్లా పరిషత్ సెంట్రల్ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రానికి 243 మంది హాజరు కావాల్సి ఉండగా 237 మంది మాత్రమే హాజరయ్యారు .6 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాలేదు. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు 224 మందికి గాను 215 మంది విద్యార్థులు హాజరయ్యారు. 9 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాలేదు. శ్రీ వివేకానంద ఆంగ్ల మాధ్యమ పాఠశాల పరీక్షా కేంద్రానికి 250 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 248 మంది హాజరయ్యారు. ఇద్దరు విద్యార్థులు గైర్వాజరు అయ్యారు . ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రానికి 276 మంది విద్యార్థు లు పబ్లిక్ పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా 269 మంది మాత్రమే హాజరు అయ్యారు. మిగిలిన 7 మంది విద్యార్థులు పదో తరగతి పబ్లిక్ పరీక్షకు హాజరు కాలేదు.

## శ్రీ బుగ్గ సంగమేశ్వర స్వామి వారి హుండీలు ఆదాయం లెక్కింపు ఆదాయం రూ.82,079



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు మండలం పరిధిలోని బుగ్గ సంగాల గ్రామము శ్రీ బుగ్గ సంగ మేశ్వర స్వామి దేవస్థానము నందు శుక్రవారం శ్రీ స్వామి వారి హుండీలు తెరిచి లెక్కింపు చేయగా నగదుగా రూ. 82,079లు, వచ్చిందని కార్యనిర్వహణాధికారి ఏ క్రిష్ణయ్య తెలిపారు. అలాగే అన్నదాన హుండీ ద్వారా రూ. 8466లు (ఈ మొత్తము తేది. 02. 12. 2024 నుండి తేది. 28. 03. 2025 వరకు) అనగా 3 నెలలకు ఈ హుండీ లెక్కింపు మొత్తం వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్, దేవదాయశాఖ, విజయవాడ వారు జారీచేసిన సర్కులర్ ఉత్తర్వుల అనుసరించి కె.రాణి ఇన్స్పెక్టర్ దేవాదాయ శాఖ ఉరవకొండ వారి పర్యవేక్షణలో గ్రామ పెద్దల అధ్వర్యంలో లెక్కించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమములో గ్రామ పెద్దలు జయ రామిరెడ్డి, పెద్ద లాల్ రెడ్డి, పి యుగంధర్ రెడ్డి, హనుమాన్ సేవ సమితి గుంటకలవారు అర్చకులు శ్రీ మంజునాథ స్వామి, సంపత్ స్వామి, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## "ఈద్ ముబారక్"

**ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు**

**ముస్లింలకు రంజాన్ ముందస్తు శుభాకాంక్షలు.**

**ఎన్.ఆర్.ఐ విభాగ కో- ఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి**





**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :** పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షల సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, ఎన్. ఆర్. ఐ. కో-ఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి ఆధ్వర్యంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. బుక్కరాయసముద్రం మండలం రోటరీపురం దగ్గర ఉన్న ఎస్. ఆర్. ఐటి ఇంజనీరింగ్ కళాశాలలో ఇఫ్తార్ విందుకు మాజీ ఉర్దూ అకాడమీ చైర్మన్ నదీమ్, వైస్సార్సీపీ మైనారిటీ విభాగం జిల్లా అధ్యక్షులు సైఫుల్ల, వైఎస్ఆర్సిపి ముస్లిం సోదరులు హాజరయ్యారు. ముస్లిం సంప్రదాయ ప్రకారం టోపీ పవిత్ర కండువా ధరించుకొని ముస్లిం సోదరులతో కలిసి ఆలూరు సాంబశివారెడ్డి నమాజ్ చేశారు. అనంతరం వారికి ఇఫ్తార్ విందు అందజేశారు. "ఈద్ ముబారక్" అంటూ ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అందరి ప్రార్థనలు సఫలం కావాలని ఆకాంక్షించారు. అల్లా చల్లని ఆశీస్సులతో అందరూ బాగుండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి ముస్లిం నాయకులు, కార్యకర్తలు, స్నేహితులు, అభిమానులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ ఎమ్మెల్యే వైవిఆర్



**గుంతకల్లు అర్బన్ మేజర్ న్యూస్ :** బెంగళూరు నందు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నివాసంలో గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి మర్యాదపూర్వకంగా ఆయనను కలిశారు. మాజీ ఎమ్మెల్యే వైవిఆర్ కు ఆపరేషన్ అనంతరం మొదటిసారిగా రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మరియు ఆయన సతీమణి భారతమ్మని మర్యాదగాపూర్వకంగా కలిసిన సందర్భంలో ప్రత్యేకంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి దంపతులు వైవిఆర్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకోవడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జానకిరామిరెడ్డి పాల్గొన్నారు.

# ఉద్యోగికి పదవీ విరమణ ఒక ప్రధాన ఘట్టం





### ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కెఎస్ఎస్ వెంకటేశ్వరరావు

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ఉద్యోగికి పదవి విరమణ ఒక ప్రధాన ఘట్టమని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. ప్రభుత్వ సర్వజనం ఆసుపత్రి నర్సింగ్ సూపరింటెండెంట్ గ్రేడ్ 2 రజిని పదవి విరమణ కార్యక్రమాన్ని నగరంలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కార్యాలయంలో శుక్రవారం ఉదయం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్, అడ్మినిస్ట్రేటర్ మల్లికార్జున రెడ్డి, నర్సింగ్ సూపరింటెండెంట్ నాగమణి, ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ ఆత్మారాం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఎలాంటి వివాదాలు లేకుండా అందరినీ కలుపుగోలుగా వ్యవహరిస్తూ తన ఉద్యోగ ధర్మాన్ని ఎంతో ఔన్నత్యం గా పూర్తి చేసిన ఆమె ఎంతో మందికి ఆదర్శమని కొనియాడారు. తాను ఉద్యోగ బాధ్యతలు ఉన్నప్పటికీ తన పిల్లలను ఎంతో ఉన్నత స్థాయికి చేర్చి ఆమె తమ కుటుంబ బాధ్యతలు కూడా కీలకంగా వ్యవహరించారని తెలియజేశారు. ఆమె నేటి తరానికి ఎంతో ఆదర్శమని వివిధ స్థాయిలో ఉద్యోగ పదవులను అనుభవిస్తూ భవిష్యత్తును తీర్చిదిద్దుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్జ్ కిష్టప్ప, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఏడి కుళ్లాయప్ప తదితరులు పాల్గొన్నారు.

# పుట్టపర్తి కాస్తా.. చెత్తపర్తి అయ్యిందా?

▸▸ మొదటి పేజీ తరువాయి

ఇటీవలే జిల్లా కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రీ సత్యసాయి శత జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని జిల్లా అధికారులకు ప్రత్యేకంగా ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే సాక్షాత్తు ముఖ్యమంత్రి ఆదేశాలను సైతం మున్సిపల్ కమిషనర్ ప్రహ్లాద బేఖాతరు చేయడం ఆయన నిర్లక్ష్యానికి పరాకాష్టగా నిలుస్తోంది.

### అడుగడుగునా చెత్త కుప్పలు.. మురుగు నీరే...

ప్రశాంతి నిలయానికి వివిధ రాష్ట్రాలు, దేశాల నుంచి వచ్చే సత్య సాయిబాబా భక్తులు పట్టణంలోని అపరిశుభ్రత, దుర్వాసన భరించలేక అసంతృప్తి, ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టణవాసులైతే ఇళ్ళ ముందు ప్రవహిస్తున్న గురువు నీరు, చెత్త కుప్పల సమస్యను పరిష్కరించే నాథుడు ఎవరంటూ ప్రశ్నిస్తున్నారు. ఇటీవల బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ పరిసరాల్లో రోడ్లపై డ్రైనేజీ నీటితో కలిసి మలమూత్రాలు ప్రవహించడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. అయితే మునిసిపల్ సిబ్బంది మాత్రం తూతూ మంత్రంగా వీధులు శుభ్రం చేశారు. దీంతో రెండు రోజులకే మళ్లీ అదే దుస్థితి నెలకొంది. రోడ్లపై మురుగునీరు యధా ప్రకారం ప్రవహిస్తున్నా... పట్టించుకునే నాథుడు కరువయ్యాడు. వాట్సప్ గ్రూపుల్లో మాత్రం.. స్వయంగా కమిషనర్ కొన్ని ఫోటోలు షేర్ చేసి.. ఇవన్నీ ఉగాది పండుగకు ఇల్లు శుభ్రం చేసుకున్నప్పుడు వీధుల్లోకి వచ్చిన నీరే అంటూ.. కవరింగ్ ఇచ్చుకోవడం చూసి ప్రజలు కమిషనర్ నిర్లక్ష్యాన్ని, బాధ్యత రాహిత్యాన్ని తప్పు పడుతున్నారు.

### దాతలు ఇచ్చిన 350 డస్ట్ బిన్లు ఏమయ్యాయి?

బాబా నడయాడిన పుట్టపర్తి నేలపై అపరిశుభ్రత ఉండకూడదన్న పవిత్రమైన ఆశయంతో కొంతమంది విదేశీ భక్తులు పుట్టపర్తి మున్సిపాలిటీకి దాదాపు 350 డస్ట్ బిన్లు విరాళంగా ఇచ్చారు. అయితే నేడు అందులో ఒక్కటి కూడా



పట్టణంలో కనిపించడం లేదు. అంటే మునిసిపల్ అధికారులు, సిబ్బంది వాటిని మాయం చేసేశారా? అన్నా అనుమానాలు భక్తుల్లో వ్యక్తం అవుతున్నాయి. డస్ట్ బిన్లు అందుబాటులో లేకపోవడంతో రోడ్ల పైన, ఇళ్ల ముందే చెత్త అమాంతం పేరుకుపోతోంది. ప్రతిరోజు వాహనం ద్వారా చెత్తను తరలించేలా చర్యలు తీసుకోవలసిన కమిషనర్ పరిశుభ్రతను గాలికి వదిలేసినట్లు ఇక్కడి పరిస్థితిని చూస్తే అర్థమవుతుంది. గతంలో పది ఆటోల ద్వారా రోజూ చెత్తను తరలించేవారు. ప్రస్తుతం ఒక్క ఆటో కూడా అందుబాటులో లేదు. అయినా కమిషనర్ స్పందించడం లేదని పట్టణవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా తడి చెత్త... పొడి చెత్తను వేరువేరుగా ప్రతిరోజు ఉదయం 6 గంటలకే వాహనాల్లో తరలించాలన్న నిబంధనను మునిసిపల్ అధికారులు ఎప్పుడో గాలికి వదిలేశారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలలో ఇది అమలవుతున్నా... ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన పుట్టపర్తిలో మాత్రం కమిషనర్ నిర్లక్ష్యం ఫలితంగా అమలు కావడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. ఇలాగైతే 'స్వచ్ఛాంధ్ర' సాధన ఎలా సాధ్యం? అని ప్రజలు, పర్యావరణవేత్తలు ప్రశ్నిస్తున్నారు. కుమ్మరిపేట, బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ ప్రాంతాల్లో నిత్యం మధ్యాహ్నం 12 గంటలైనా పేరుకుపోయిన చెత్తను తొలగించేవారు కరువయ్యారు. రెండు, మూడు రోజులకు ఒకసారి పారిశుద్ధ్య కార్మికులు చెత్తను తీసుకెళుతూ ఉండడంతో అప్పటిదాకా దుర్వాసన భరించలేక మున్సిపల్ కమిషనర్ను స్థానికులు బూతులు తిడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ దృష్టి సారించి.. మున్సిపల్ కమిషనర్ నిర్లక్ష్యంపై కొరడా ఝులిపించి పవిత్రమైన పుట్టపర్తిని.. చెత్తపర్తిగా మార్చకుండా పరిశుభ్రత చర్యలు చేపట్టాలని ప్రజలు, బాబా భక్తులు కోరుతున్నారు.

# కల్లులో కా చేస్తున్నారు..!!

▸▸ మొదటి పేజీ తరువాయి

చొప్పున బాటిల్ విక్రయించడం ద్వారా రూ. 1.20 లక్షల వ్యాపారం జరుగుతోంది. ఈ లెక్కన 30 రోజులకు గాను 36 లక్షల రూపాయలు, అదే సంవత్సరానికి నాలుగు కోట్ల 32 లక్షల టర్నోవర్ జరుగుతున్నట్లు స్పష్టమవుతుంది. షాపు బాడుగలు, వర్కర్ల జీతాలు, మామూళ్లు తీసివేస్తే ఏడాదికి రమారమి రెండు నుంచి మూడు కోట్ల ఆదాయాన్ని ఈ సిండికేట్ వెనక ఉన్న వారు గడిస్తున్నారు.

### ప్రజల ప్రాణాలతో చెలగాటం.. చేష్టలుడికి చూస్తున్న ఎక్సైజ్ శాఖ అధికారులు.. నామమాత్రపు దాడులకే పరిమితమా..?

మండువేసవిలో వేసవి తాపాన్ని తీర్చుకునేందుకు చల్లటి స్వచ్ఛమైన కల్లు తాగాలన్న కల్లు ప్రియుల ఆశలు కల్తీమయం అవుతున్నాయి. డిమాండ్ కు తగ్గ కల్లు లేకపోవడం ఓ కారణమైతే.. కిక్ కోసం కొందరు వ్యాపారులు డైజోఫామ్ తో పాటు మరో మూడు రకాల కెమికల్స్ కలుపుతున్నట్లు అత్యంత విశ్వసనీయ సమాచారం. ఈ విధమైన కల్లు తాగితే ఎలాంటి ఆరోగ్య దుష్పరిణామాలు ఎదురవుతాయో మరో కథనంలో పాఠకులకు వివరిస్తాం. ఇక ఎక్సైజ్ శాఖ అధికారుల విషయానికొస్తే ప్రతి షాపు నుండి నెలవారి మామూళ్లు



వారికి వెళ్తున్నాయన్న ఆరోపణలకు వారి చేతలు అద్దం పడుతున్నాయి. ప్రజల ప్రాణాలతో కొందరు వ్యాపారులు చెలగాటమాడుతున్నా.. చేష్టలుడికి చూస్తూ ఉండడమే ఇందుకు ప్రబల నిదర్శనం. పత్రికల్లో కథనాలు వచ్చినప్పుడు మాత్రం హడావిడి చేయడం.. నామమాత్రపు దాడులకే పరిమితమవుతున్నారన్న ఆరోపణల నుండి ఇప్పటికీ వారు బయటపడడం లేదు. కల్తీ సారాను అరికట్టాలన్న నవోదయం కార్యక్రమం ఎంత ప్రభావితం చేస్తుందో.. 2.0 నవోదయంలో కల్తీ కల్లు పై కూడా ప్రభుత్వం సమర శంఖం పూరిస్తేనే కల్లు ప్రియుల ఆరోగ్యం బాగుంటుంది. లేకపోతే కల్లు సిండికేట్ ఆగడాలకు ప్రాణాలు గాల్లో దీపాలే..!!!

## భూసార పరీక్షలపై రైతులకు అవగాహన



నార్పల,మేజర్ న్యూస్ : నార్పల మండలం నాయనపల్లి రైతు సేవ కేంద్రంలో భూసార పరీక్షా ఫలితాలు వాటి మీద రైతులకు అవగాహన సదస్సు నిర్వహించినట్లు ఏఓ చెన్న వీరస్వామి తెలియజేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా భూసార పరీక్షల కేంద్రము వ్యవసాయ అధికారి శ్రీనాథ్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. భూసార పరీక్షల వలన రైతులకు ఏ విధంగా ఉపయోగపడుతుందో వివరించారు. నాయనపల్లి గ్రామానికి సంబంధించి 30 మంది రైతుల మట్టి నమూనాల ఫలితాలను రైతులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి చెన్న వీరస్వామి, వ్యవసాయ విస్తరణ అధికారి రాము, నాయనపల్లి రైతు సేవా కేంద్రము గ్రామ వ్యవసాయాధికారి సరస్వతి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద బందోబస్తు



పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లాలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. జిల్లా ఎస్పీ వి.రత్న ఆదేశాల మేరకు ఆయా పోలీసులు పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులు ఎలాంటి సెల్ఫోన్లు, స్మార్ట్ వాచ్లు, పర్సులు మరియు ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్ష కేంద్రాలలోనికి తీసుకెళ్లకుండా పోలీసులు క్షుణ్ణంగా చెక్ చేసి పంపుతున్నారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ కేంద్రాల సమీపంలో ఎవరూ గుంపులుగా గుమికూడకుండా డ్రోన్ లతో నిఘా ఏర్పాటు చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద ఇన్విజిలేటర్లు పరీక్షకు కేటాయించిన సిబ్బంది తప్ప ఇతరులు లేకుండా చూస్తున్నారు. పరీక్ష కేంద్రాల్లో చుట్టుపక్కల పరిసర ప్రాంతాల్లో పరీక్ష ముగిసేంతవరకు జిరాక్స్/ప్రింటింగ్ సెంటర్లు మూసివేసే విధంగా చర్యలు తీసుకుంటున్నారు.

## ముస్లింలకు ఇఫ్తార్ విందు



పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్: పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. శుక్రవారం గణేష్ కూడలిలోని షాదీ మహల్ హాలులో తోట్ల గంగాధర్ సత్య సాయి బాబా సేవాస్ఫూర్తితో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగింది. ముస్లింలు ఉపవాస దీక్షతో రంజాన్ పండుగ జరుపుకుంటారు. ముస్లింలు ప్రార్థనలు నిర్వహించి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మైనార్టీ నాయకులు మహమ్మద్ రఫీ మాట్లాడుతూ హిందూ ముస్లిం లు సోదరుభావంతో మెలగాలన్నారు. ఇఫ్తార్ విందు ఏర్పాటుచేసిన తోట్ల గంగాధరకు ముస్లింల తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.

## రోడ్డు నిర్వాసితులకు మార్కెట్ విలువ ఆధారంగా పరిహారం చెల్లించాలి..

### - కలెక్టరేట్ ఎదుట ఏపీ రైతు సంఘం ధర్నా




**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** రోడ్డు విస్తరణలో భాగంగా ఇళ్ళు కోల్పోయిన నిర్వాసితులకు ప్రస్తుతం మార్కెట్ విలువ ఆధారంగా పరిహారం చెల్లించాలని ఏపీ రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ వద్ద తాడిపత్రి మండలం పరిధిలో యర్రగుంటపల్లి ఇతర గ్రామాల రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు నాయకులు మాట్లాడుతూ రైతులు, కూలీలు, ప్రజలు నివాసం ఉంటున్న ఇల్లు 54 డి రోడ్డు విస్తరణ లో పోతుందని 2018లో అధికారులు సర్వే చేశారన్నారు. రోడ్డు విస్తరణలో ఇల్లు పోతాయని సర్వే నిర్వహించిన రెవెన్యూ మండల అధికారులు మార్పు జరగదని చెప్పారన్నారు. రెవెన్యూ అధికారులు స్వయంగా పరిశీలనకు వచ్చినప్పుడు గ్రామ సభ నిర్వహించి జరగబోయే నష్టం చూపించి మీకు న్యాయం చేస్తామని రెట్టింపు పరిహారం ఇస్తామని తెలిపారన్నారు. పట్టా భూమి అసైన్డ్ భూమికి ఒకే పరిహారం ఇస్తామని చెప్పి మోసం చేశారన్నారు. 2018 ధరలకు అనుగుణంగా ధర నిర్ణయించి రెండు రెట్లు అధికంగా ఇస్తామని చెప్పి బాధితులకు అన్యాయం చేశారనీ విమర్శించారు. 2018లోని మార్కెట్ విలువ అంచనా ప్రకారం చెల్లించారనీ, పరిహారం సంబంధించిన జాబితా కూడా ఎవరికీ తెలియకుండా చేసి బాధితులకు అన్యాయం చేశారన్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి న్యాయం చేయాలని కోరగా, ఆయన స్పందిస్తూ విచారించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఆర్ చంద్రశేఖర్ రెడ్డి ,జిల్లా అధ్యక్షులు తరిమెల నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షులు విరుపాక్షి ,బిహెచ్ రాయుడు బాధితులు రంగారావు, గాంధీ, శివ శంకర్, శ్రీనాథ్, నారాయణస్వామి, కాసిం పీరా నవీన్ బ్రహ్మయ్య సురేంద్ర ,శ్రీరాములు, లక్ష్మీనారాయణ, జయమ్మ, పుష్పావతి అంజనమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ఎంపీపీ, ఉప సర్పంచ్ ఎన్నికలు

### - అడుగడుగునా భద్రత - జిల్లా ఎస్పీ రత్న పర్యవేక్షణ - అవిశ్రాంతంగా 'ఖాకీ'ల విధులు



**శ్రీ సత్య సాయి జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లాలో ఎంపీపీ, ఉపసర్పంచ్ స్థానాల ఎన్నికలు పటిష్టమైన పోలీసు బందోబస్తు మధ్య ప్రశాంతంగా ముగిశాయి. గత నాలుగు రోజులుగా జిల్లా ఎస్పీ రత్న ఎన్నికల నేపథ్యంలో పకడ్బందీ ప్రణాళికతో బందోబస్తు నిర్వహించేలా అన్ని రకాల చర్యలు తీసుకున్నారు. రామగిరి, రొద్దం, గాండ్లపెంట, ఎంపీపీ స్థానాలు, పెనుగొండ మడకశిర నియోజకవర్గంలోని రాంపురం కల్లుమర్రి ఉపసర్పంచ్ స్థానాలకు ఎన్నికలు జరిగాయి, అయితే రామగిరి గాండ్లపెంట ఎంపీపీ స్థానాలు ఎన్నిక వాయిదా పడింది. ఎన్నికలు ప్రారంభమైనప్పటినుంచి ముగిసే దాకా జిల్లా ఎస్పీ ఆదేశాలతో ధర్మవరం, కదిరి డిఎస్పీలు హేమంత్ కుమార్, శివన్నారాయణ ఆధ్వర్యంలో అడుగడుగునా భద్రతను పెంపొందించేలా పోలీసు సిబ్బందికి సూచనలిస్తూ ఎలాంటి సంఘటన జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. ఎంపీపీ ఎంపిక ఒకరోజు ముందే రామ గిరి ప్రాంతాలను పోలీస్ అధికారులు బందోబస్తు ఏర్పాట్లపై సూచన లు చేశారు. డి.ఎస్.పిలు, సిఐలు , ఎస్సైలు, ప్రత్యేక పోలీసు బలగాల తో, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎన్నికలు ప్రశాంతంగా జరిగే విధంగా చర్యలు తీసుకున్నారు. పోలీసు సిబ్బంది విధుల గురించి ముందే అధికారులకు జిల్లా ఎస్పీ గారు దిశా నిర్దేశం చేయడంతో శుక్రవారం ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఏర్పాటు చేసిన డ్రోన్, సీసీ కెమెరాలతో ప్రత్యేక నిఘా పెట్టి పరిసరాలను పోలీసులు జల్లెడ పట్టారు. ఎలాంటి సంఘటనలు జరగకుండా శాంతంగా ఎన్నికలు జరిగే విధంగా పోలీసులు అంకిత భావంతో విధులు నిర్వర్తించడం పట్ల జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# ఎంపీపీ ఎన్నికను బహిష్కరించిన వైసీపీ

### - కోరం లేదంటూ నిరవేదిక వాయిదా వేసిన ఎన్నికల అధికారులు

### - వారం రోజులుగా కొనసాగిన ఉత్కంఠతకు తెర - కదిరి డిఎస్పి ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు






**గాండ్లపెంట, మేజర్ న్యూస్ :** శ్రీ సత్య జిల్లాలో గాండ్లపెంట మండల ఎంపీపీ ఎన్నిక వారం రోజులుగా హార్ట్ టాపిక్ గా మారి చివరకు నిరవధిక వాయిదా పడడం జరిగింది. టిడిపి, వైసిపి పార్టీల నాయకులు ఎత్తులకు పై ఎత్తులు వేస్తూ.. తామే ఎంపీపీ పీఠం దక్కించుకుంటామని రెండు పార్టీలు దీమా వ్యక్తం చేశాయి. చివరకు వాయిదా పడడంతో ఇరు పార్టీల అభ్యర్థుల్లో పరేషాన్ నెలకొంది. కాగా కాగా వైఎస్ఆర్సిపి పార్టీకి చెందిన ఎంపీటీసీలు శుక్రవారం నిర్వహించిన ఎన్నికను బహిష్క రించారు. మండల పరిషత్ కార్యాలయం లో మండల అధ్యక్షుడు ఎన్నికను ఎన్నికల అధికారి విజయేంద్రప్రసాద్ సమావేశం నిర్వహించారు. మండలంలోని 7 మంది ఎంపీటీసీలు ఉండగా.. ఎంపీపీ ఎన్నికకు కేవలం ముగ్గురు ఎంపీటీసీలు మాత్రమే హాజరు కాగా.. నలుగురు ఎంపీటీసీలు సమావేశానికి హాజరు కాలేదు. దీనితో ఎన్నికకు సంబంధించి కోరం 50% ఉండాల్సి ఉండగా అంతకన్నా తక్కువ ఉండడంతో ఎంపీపీ ఎన్నికను నిరవధికంగా వాయిదా వేసినట్లు ఆయన వెల్లడించారు. ఎంపీపీ ఎన్నిక సందర్భంగా మండల కేంద్రంలో కదిరి డిఎస్పి శివన్నారాయణ స్వామి, సిఐలు నిరంజన్ రెడ్డి, నాగేంద్ర, ఎస్ఐలు వలి భాష గోపి, నరసింహుడు, రమణారెడ్డి పోలీస్ సిబ్బంది తదితరులు పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో కదిరి ఆర్డీవో ఎన్ వి ఎస్ శర్మ, మండల అధికారులు పాల్గొన్నారు.

# వెదురు సాగుకు ప్రభుత్వ ప్రోత్సాహకం

### - జిల్లా ఉద్యాన శాఖ అధికారి చంద్రశేఖర్



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : భవిష్యత్తు అవసరాల రీత్యా మంచి డిమాం డ్ ఉన్న వెదురు సాగును రైతులు చేప ట్టడానికి ప్రభుత్వం పలు ప్రోత్సాహకాలు తొలిసారిగా అందిస్తోం దని ఆసక్తి కలిగిన రైతులు ఈ అవకా శాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉద్యానవన శాఖ అధికారి చంద్రశేఖర్ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని నాగారెడ్డిపల్లిలో నేషనల్ బ్యాంబు మిషన్ సహకారంతో జిల్లా ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో వెదురు చెట్ల పెంప కంపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లా డుతూ ఫర్నిచర్ తయారీ, బుట్టల తయారీ, అగరబత్తీల తయారీ, గృహ నిర్మాణానికి, భవన నిర్మాణ నిర్మాణంలో నూ వెదురును వినియోగిస్తున్నారని, టమాటాలు పంట సాగు చేసి రైతులు మొక్కలకు ఆధరు వుగా వీటిని విని యోగించే అవకాశము ఉందన్నారు. భవిష్య త్తులో వెదురు విని యోగం పెరిగే అవ కాశం ఉందని తెలిపా రు.ఆసక్తి గల రైతులు తమ తోటలలోను, తోట వెలుపల వీటిని సాగు చేసుకోవచ్చని తోట చుట్టూ వెదురు సాగు చేయడం వలన పండ్లతోటలకు ఈదు రు గాలుల నుండి, పశువుల నుండిరక్షణ లభిస్తుందన్నారు. వెదురు సాగును ప్రోత్సహించడానికి హెక్టర్కు 50వేల రూపాయలు ను ప్రభుత్వం సబ్సిడీగా అందిస్తుంద న్నారు. మన ప్రాంతానికి అను వైన రకాలను, వాటి సాగులోని మెలకువ లను, సలహాలు సూచ నలను తెలియ జేశారు. భవిష్యత్తులో మంచి డిమాండ్ ఉన్న వెదురుకు మార్కెట్ సౌకర్యము ఉంటుం దన్నారు. హెక్టార్కు 400 మొక్కలు నాటు కోవచ్చన్నారు. తోట లకు రక్షణగా, అద నపు ఆదాయంగా నిలచే వెదురు సాగును రైతులు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యా నవన శాఖ అధికారిని అమరేశ్వరి, లావణ్య, యామిని, మండల వ్యవసాయ శాఖ అధికారి లక్ష్మీనర సింహ, నంద్యాల అనంతపురం సత్యసాయి జిల్లాల ఉద్యాన సహాయకులు రైతులు పాల్గొన్నారు. రైతులు తమ దృష్టికి తెచ్చిన అనుమా నాలను నివృత్తి చేశారు.

# ముస్లింలకు రంజాన్ సరుకులు పంపిణీ

ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : ధర్మవరం పట్టణంలోని 26వ వార్డు లయన్స్ క్లబ్ కంటి ఆసుపత్రి పక్కన యర్రగుంట ప్రాంతం నందు మహమ్మద్ ఈగ్బల్, దిల్షాద్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున ముస్లిం మైనార్టీ నిరుపేదల కుటుంబాలకు 300 మందికి పైగా రంజాన్ నిత్యవసర సరుకులు మరియు స్త్రీలకు చీరలు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. తదుపరి సాయంత్రం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ భోజన కార్యక్రమానికి 1000 మంది పైగా పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొనడం జరిగినది. ఈ సందర్భంగా యర్రగుంట షాక్షావలి మాట్లాడుతూ మహమ్మద్ ఎగ్బల్ శ్రీమతి దిల్షాద్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో రంజన్ తోఫా పంపిణీ కొన్ని సంవత్సరాలుగా పేద ప్రజలకు సహాయ పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ప్రతి రంజాన్ మాసంలో పేద ప్రజలు ప్రతి ఒక్కరు సంతోషంగా పండగ జరుపుకోవాలని ఉద్దేశంతో సరుకులు పంపిణీ కార్యక్రమం నిర్వహించామని, ఈరోజు జరిగిన ఈ కార్యక్రమంలో 300 వందల మందికి పైగా పేద కుటుంబాలకు సరుకులు మరియు స్త్రీలకు చీరలు



అందజేశామని తెలిపారు. అంతేకాకుండా యర్రగుంటలోని ఉస్మానియా మసీదు నందు ప్రజలకు భోజన కార్యక్రమాలు ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున 1000 మందికి పైగా ప్రజలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు సంతోషంగా ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ ఈగ్బల్, దిల్షాద్ కొడుకులు యరగుంట షేక్షావలి, షాషావలి, జిలాన్ భాష, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## పరిటాల రవీంద్ర విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన శ్రీహరిపురం నాయకులు...



రామగిరి మేజర్ న్యూస్: మాజీ మంత్రి దివంగత నేత బడుగు బలహీన వర్గాల కోసం కృషి చేసిన మహోన్నత వ్యక్తి పరిటాల రవీంద్ర విగ్రహానికి శ్రీహరిపురం టిడిపి నాయకులు శుక్రవారం పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పరిటాల రవీంద్ర అమర్ రహే పరిటాల రవీంద్ర నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో రాప్తాడు ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శ్రీను రూరల్ ప్రధాన కార్యదర్శి రఘు రాప్తాడు కన్వీనర్ కొండన్న రామగిరి టిడిపి ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్, రఘు రాములు, కుంటిమద్ది శ్రీహరిపురం టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.

## గుమ్మేపల్లి గ్రామపంచాయతీలో వీధిలైట్లు ఏర్పాటు



శింగనమల,మేజర్ న్యూస్ :శింగనమల మండలం గుమ్మేపల్లి గ్రామ పంచాయతీలోని గుమ్మేపల్లి,ఏకులనాగేపల్లి గ్రామాలలో ఉగాది పండుగ సందర్భంగా గ్రామాలలో వీధిలైట్లు సర్పంచ్ దేగల లలితమ్మ, అనంతపురం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మరియు రాష్ట్ర పంచాయతీ రాజ్ ఛాంబర్ కార్యనిర్వ కార్యదర్శి దేగల కృష్ణమూర్తి పాడైపోయిన వీధిలైట్లు స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా గుమ్మేపల్లి గ్రామపంచాయతీ ప్రజలు సర్పంచ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ అధికారి నాగరాజు, సచివాలయ వెల్ఫేర్ నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బాలికను మోసం చేసిన యువకుడు..

రొళ్ల మేజర్ న్యూస్:సత్యసాయి జిల్లా మడకశిర నియోజకవర్గం రొళ్ల మండలానికి చెందిన ఒక మైనర్ బాలికను మాయ మాటలు చెప్పి సనావుల్లా అనే 22 సంవత్సరములు గల యువకుడు గర్భవతిని చేశాడు ఈ విషయం యువకుడి తల్లిదండ్రులకు గర్భవతి అయిన బాలిక తల్లిదండ్రులకు తెలియడంతో ఇరువురు కలిసి పెద్దమనుషుల సమక్షంలో ఒక మసీదులో ఇద్దరికీ పెళ్లి జరిపించారు అనంతరం వారికి ఆడ కూతురు జన్మించిన తరువాత బాలికను వదిలేశాడు ఈ విషయంపై న్యాయం చేయండని బాలిక పోలీసులను ఆశ్రయించింది పోలీసులు కేసు నమోదు చేసుకుని మడకశిర కోర్టులో యువకుడిని హాజరుపరచగా కోర్టు 15 రోజులు రిమాండ్ విధించినట్లు రొళ్ల పోలీస్ స్టేషన్ ఎస్,ఐ, వీరాంజనేయులు తెలిపారు.

## పశువుల మేతకు నిప్పు పెట్టిన దుండుగులు



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండలం చిన్నజలాలపురం గ్రామంలో మంగళ వెంకటేశ్వర్లకు చెందిన వరిగడ్డి,వేరుశనగ పొట్టు వాములు నిల్వ చేసుకున్నారు. శుక్రవారం గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో దాదాపుగా లక్షల యాభై వేల రూపాయలు విలువ చేసే పశువుల మేత కాలిపోయిందని రైతు ఆవేదన వ్యక్తం చేశారు.

## ఆస్పత్రిలో అభివృద్ధి పనులను పరిశీలించిన బిజెపి నాయకులు



ధర్మవరం మేజర్ న్యూస్: ధర్మవరం పట్టణంలోని ఏరియా ఆస్పత్రిలో జరుగుతున్న అభివృద్ధి పనులను బీజేపీ నియోజకవర్గ ఇన్చార్జ్ హరీశ్ బాబు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్బంగా ఆస్పత్రి లో జరుగుతున్న సీసీరోడ్లు, కరెంటు, నీటి సరఫరా పైపులైన్ తదితర పనులను ఆయన పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని కాం ట్రాక్టర్లకు సూచించారు. మంత్రి సత్యకు మార్యాదవ్ నియోజకవర్గ అభివృద్ధితోపాటు మున్సిపాలిటీని అభివృద్ధి చేయడానికికృషిచేసు బిన్నారని హరీశ్ తెలిపారు.

## నేడే మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

### - మున్సిపల్ చైర్ పర్సన్ కె లక్ష్మి

ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయంలో గల కౌన్సిల్ హాల్ లో ఈ నెల 29వ తేదీ ఉదయం 11 గంటలకు అత్యవసర కౌన్సిల్ సమావేశమును నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్ పర్సన్ కె లక్ష్మీ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ అజెండాలోని 17 అంశాలపై చర్చించి కౌన్సిలర్ల ద్వారా ఆమోదం పొందడం జరుగుతుందని వారు తెలిపారు. అనంతరం పట్టణంలోని వివిధ సమస్యలపై కూడా చర్చించడం జరుగుతుందన్నారు. తదుపరి పట్టణములో ఎండాకాలం ఉన్నందున నీటి కొరత లేకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, తగిన సూచనలు గూర్చి కూడా చర్చించడం జరుగుతుందని తెలిపారు. కావున కౌన్సిల్ వైస్ చైర్మన్లు, సభ్యులందరూ సకాలంలో హాజరై జయప్రదం చేయాలని వారు తెలిపారు.

## అయ్యప్ప స్వామి దేవాలయమునకు రూ.లక్ష విరాళం



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయం నిర్మిస్తున్న శుభ సందర్భంగా 16వ వార్డ్ కౌన్సిలర్ కేతాలోకేష్ తనవంతుగా కుటుంబం తరపున ఒక లక్ష రూపాయలు విరాళమును అయ్యప్ప స్వామి ఆలయ గురుస్వామి విజయ్ అందజేశారు. గురు స్వామి విజయ్ మాట్లాడుతూ ఇప్పటికే కౌన్సిలర్ అయ్యప్ప స్వామి వారి విగ్రహానికి పూత కార్యక్రమంలో వెండి బంగారం అందజేయడం జరిగిందని తెలిపారు. కౌన్సిలర్ ఉదార భక్తికి సందర్భంగా కౌన్సిలర్ కు గురుస్వామి కృతజ్ఞతలను తెలియజేశారు. అనంతరం వారి పేరిటన పూజలు కూడా నిర్వహించారు. కౌన్సిలర్ మాట్లాడుతూ తర్వాత కుటుంబం తరపున దాతగా తాను ముందుకు రావడం, ఆర్థిక సహాయం అందించడం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## గొంగటిపల్లి ముత్యాలమ్మకు ప్రత్యేక పూజలు

### లేపాక్షి పురవీధులలో ఊరేగిన అమ్మవారు

లేపాక్షి, మేజర్ న్యూస్: చుట్టుపక్కల గ్రామా లకు చుట్టంగా గొంగటి పల్లి గ్రామ దేవతగా కోరిన కోరికలు తీర్చే కలపవల్లి ముత్యాల మ్మకు గ్రామస్తులు పెద్ద ఎత్తున ప్రత్యేక పూజలు నిర్వహించి శుక్రవారం గ్రామ పుర వీధుల గుండా ఊరే గించారు. శుక్రవారం ఉగాది పండుగ సందర్భంగా ప్రత్యేక సంప్రదాయాన్ని అలవర్చుకున్న అమ్మ వారిని నూతనంగా ఏర్పాటు చేసిన పల్లకిలో పారువేటు నిర్వహించి లేపాక్షి కి ఆడబిడ్డగా బయలు దేరింది. అయితే ఉగాది పూర్తయ్యేంతవరకు లేపాక్షి ఆడబిడ్డగా పేరు గాంచిన అమ్మవారికి భక్తులు ప్రజలు మూడు రోజులపాటు ప్రత్యేక పూజలు నిర్వహించి తిరిగి గ్రామానికి చేరుస్తారు. ఈ సందర్భంగా చుట్టుపక్కల గ్రామాల వారు ప్రత్యేక పూజలు నిర్వహించి తమ గ్రామాలలోకి అమ్మ వారిని స్వాగతించారు. ఆలయావరణంలో భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



## ఆసుపత్రి పారిశుధ్య సిబ్బందికి నిత్యవసర సరుకులు పంపిణీ

పామిడి, మేజర్ న్యూస్: పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు



నిర్వహిస్తున్న పారిశుధ్య సిబ్బందికి ఆ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు చిలకల రాజగోపాల్ శుక్రవారం నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ...తెలుగు రాష్ట్రాల్లో తొలి పండుగైన ఉగాది వేడుకలు పారిశుధ్య కార్మికులు ఘనంగా జరుపుకోవాలని నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ శివ కార్తీక్ రెడ్డి, డాక్టర్ మహిషా, హెడ్ నర్సు శివకుమారి,ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## పదవ తరగతి సోషల్ పరీక్షలో స్వల్ప మార్పు...

### - మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసులు

రామగిరి మేజర్ న్యూస్ : ప్రభుత్వ పరీక్ష జిల్లా విద్యాశాఖ కార్యాలయ వారి ఆదేశానుసారం పదవ తరగతి పరీక్షల మార్చి-2025 కి సంబంధించి తేదీ 31-03-2025 న జరగవలసిన సాంఘిక శాస్త్రం (సోషల్ స్టడీస్) పరీక్ష , తేదీ 01-03-2025 న ఉదయం 09.30 గంటల నుండి మధ్యాహ్నం12.45 గంటల వరకు జరుగును. కావున పై మార్పును పరీక్షా సిబ్బంది అందరూ గమనించవలెనని, అన్ని యాజమాన్య పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఈ విషయాన్ని విద్యార్థులు అందరికీ తెలియజేయవలెను అని రామగిరి మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసులు తెలియజేశారు.

## రోడ్డు ప్రమాదంలో పదవ తరగతి విద్యార్థికి స్వల్ప గాయాలు..



రామగిరి మేజర్ న్యూస్: మండలంలో శుక్రవారం 10వ తరగతి విద్యార్థి పరీక్షా అనంతరం ఇంటికి వెళ్లే సమయంలో రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. ఈ విద్యార్థి పేరూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్నాడు. గాయపడ్డ విద్యార్థులను పేరూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మరియు పాఠశాల ఉపాధ్యాయులు ప్రాథమిక చికిత్స కోసం పేరూరు ప్రాథమిక వైద్యశాలకు తీసుకెళ్లారు. అనంతరం విద్యార్థిని మెరుగైన వైద్య చికిత్స కోసం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి అంబులెన్స్ ద్వారా తరలించడం జరిగింది. గాయపడ్డ విద్యార్థిని రామగిరి మండల విద్యాశాఖ అధికారి బి శ్రీనివాసులు మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు సమక్షంలో పరామర్శించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలకు వచ్చేటప్పుడు కానీ అనంతరం ఇంటికి వెళ్లేటప్పుడు కానీ తగు రోడ్డు జాగ్రత్తలు పాటించాలని ఆయన సూచించారు.

# మందు గుండు పేలి ఆవుకి తీవ్ర గాయాలు



పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్: పుట్టపర్తి మండలం వీరాంజనేయపల్లి గ్రామంలో మందు గుండు పేలి ఆవుకు తీవ్ర గాయాలయ్యాయి. శుక్రవారం రైతు చెన్నప్ప తెలిపిన వివరాల మేరకు ఉదయం ఆవును మేత కు సమీపంలోని అమగొండడపాలెం అడవికి వెళ్ళగా. అయితే అక్కడ అడవి పందుల కోసం గుర్తుతెలియని వ్యక్తులు మందు గుండ్లు వేయడంతో అది తెలియని ఆవు తిని నోరంతా పగిలిపోయిం దన్నారు. ప్రస్తుతం ఆవు పరిస్థితి విషమంగా ఉందని ఆయన తెలిపారు. ఇలా జరగడం ఇది మొదటిసారి కాదని గతం లో కూడా ఇలాంటివి జరిగి పశువుల తీవ్ర గాయాలు పాలై మరణించినట్లు ఆయన పేర్కొన్నారు. అటవి శాఖ అధికారులు అడవి పందుల కోసం మందు గుండ్లు వేసే వ్యక్తులను గుర్తించి కఠినంగా శిక్షించాలని తెలిపారు. ప్రస్తుతం ఆవుకు జరిగిన ప్రమా దంతో తనకు దాదాపుగా 50 వేలు నష్టం వాటిలిందన్నారు. ప్రభుత్వం స్పందించి తన కు జరిగిన నష్టాన్ని అంచనా వేసి న్యాయం చేయాలని ఆ రైతు ఆవేదన వ్యక్తం చేశాడు.

# సంత వేలంపాట వాయిదా



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : ఓడిసి వారపు సంత వాయిదా వేసినట్లు, ఎంపీడీవో రాబర్ట్ విల్సన్, ఈవోఆర్డి కేశవరెడ్డి తెలిపారు. సంత వేలం పాట స్థానిక సర్పంచ్ ముద్దలపల్లి గోవిందు ఆధ్వర్యంలో శుక్ర వారం నిర్వహించారు. అయితే వేలంపాటలో సభ్యులు ఎక్కువగా పాల్గొనడం జరిగింది. ప్రభుత్వ నిర్ణయించిన వారపు సంత సర్కారు వారి పాట అధికంగా ఉన్నందున వేలం లో సభ్యులు తగిన రుసు ము తగ్గించాలని వేలంలో పాల్గొనలేదు. అందుకుగాను వాయిదా వేశారు. తిరిగి సంత వేలం వేసే తేదీని తెలియజే స్తామని అధికారులు తెలిపారు.

# అంగన్వాడి వర్కర్లకు రెండవ రోజు పోషణపై శిక్షణ



కదిరి టౌన్, మేజర్ న్యూస్ : అంగన్వాడి కార్య కర్తలకు రెండవ విడత శిక్షణ కార్యక్రమం లో భాగంగా కదిరి పాలి టెక్నిక్ కళాశాల నందు రెండవ రోజు పోషణ పై శిక్షణ నిర్వహిస్తు న్నారు. ముఖ్య అతి థులుగా కదిరి సిడి పిఓ రాధిక హాజరయ్యారు. బాల్య ప్రారంభ సం రక్షణ విద్య సార్వత్రిక అభివృద్ధిపై శిక్షణలో మెలుకవలు నేర్పించారు. ఈ కార్యక్ర మంలో ఐసిడిఎస్ సూప ర్వైజర్లు నిహారిక, దీప, అలివేలమ్మ ,మమత పాల్గొ న్నారు.

# తెదేపా ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమానికి తరలిరండి

## – శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండమల తిప్పేస్వామి



మడకశిర మేజర్ న్యూస్: స్థానిక పట్టణంలో శనివారం నిర్వహించే 43వ పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమానికి నియోజకవర్గంలో ఉన్న తెదేపా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి,విజయవంతం చేయాలని వారు నాయకులకు సూచించారు. అదేవిధంగా నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ఐదు మండలాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు తమ తమ గ్రామా పంచాయతీ మరియు మండల కేంద్రాలలో శనివారం తెదేపా పార్టీ జెండాను ఆవిష్కరించి, ఎన్టీఆర్ విగ్రహాలకు నివాళులర్పించాలని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తెదేపా నాయకులకు, కార్యకర్తలకు సూచించారు.

# సీసీరోడ్డు నిర్మాణానికి భూమిపూజ

పరిగి మేజర్ న్యూస్:మండలంలోని పెద్దరెడ్డి పల్లి గ్రామం లో మండల పరిషత్ నిధులతో స్దానిక సచివాలయం నుండి ఎన్టీఆర్ లేఅవుట్ కు వెళ్ళే సీసీ రోడ్డుకు స్దానిక కూటమి నాయకులు కోడిగేనహళ్ళి పంచాయితీ కార్యదర్శి అరుణ భూమి పూజ చేసారు. మంత్రి సావితమ్మ కు గ్రామం తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.ఎన్.ప్రవీణ్ రెడ్డి సోమప్ప నారాయణ రెడ్డి, ఉగ్రా రెడ్డి, వార్డ్ మెంబర్ అక్కులప్ప, జూలా రెడ్డి,అడివన్న, జీఎస్ మంజునాథ్, హరి కుమార్ మంజునాథ్ అశోక్ సచివాలయం సిబ్బంది గ్రామస్థులు పాల్గోన్నారు.



# చట్టాలపై అవగాహన ఉండాలి : ఎమ్మార్వో

బుక్కపట్నం మేజర్ న్యూస్ : బుక్కపట్నం మండల కేంద్రంలోని ఇంద్రానగర్ ఎస్సీ కాలనీ లోని శుక్రవారం రామస్వామి దేవాలయం నందు నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మార్వో షాబుద్దీన్ తో పాటు రెవెన్యూ సిబ్బంది పాల్గొని ఎస్సీ ఎస్టీలకు సంబంధించిన హక్కుల గురించి ఎమ్మార్వో మాట్లాడుతూ ప్రతి ఒక్కరు హక్కులను తెలుసు కోవడం ద్వారా న్యాయం పొందవచ్చునని వెనకబడిన కులాల కోసం సివిల్ రైట్ డే ప్రతి నెల చివరి రోజు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు ఎమ్మార్వో మాట్లాడుతూ అంటరానితనం అనే అంశం గురించి వివరించారు రెండు గ్లాసుల పద్ధతి దేవాలయ ప్రవేశ నిరాకరణ ఇతరుల అంశాలను తెలియజేశారు ఎస్సీ ఎస్టీ చట్టాల గురించి మరియు ప్రభుత్వ పథకాలు రెవిన్యూ సర్వీసెస్ పింఛన్ల గురించి వివరించారు ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ నారా యణ మాట్లాడుతూ డయల్ 100 108 104 అంబులెన్స్ ఆవశ్యకత వివరించారు మరియు నవోదయ 2.0 నాటు సార తయారీ మరియు సేవించడం చేయరాదు, సైబర్ నేరాల గురించి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ



నేటి యువత ప్రలోభాలకు సులభంగా డబ్బులు సంపాదించడం అలవాట పడకూడదని అనవసరమైన గొడవలు పోయి నేరస్తులు కాకూడదని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సాబుద్దీన్ డిప్యూటీ తాసిల్దార్ నరసింహులు హెడ్ కానిస్టేబుల్ నారాయణ వీఆర్వో సురేష్ ఆంజనేయులు కాలనీవాసులు పాల్గొన్నారు.

# స్మార్ట్ మీటర్ల ఏర్పాటు ఉపసంహరించుకోవాలి

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :రాష్ట్రంలోని సుమారు రెండు కోట్ల మంది విద్యుత్ వినియోగ దారులపై అదనపు భారం మోపేలా చేప ట్టిన స్మార్ట్ మీటర్ల ఏర్పాటు, సర్దుబాటు, ట్రూ ఆఫ్ చార్జీల ప్రతిపాదనను ప్రభు త్వం ఉపసంహరిం చుకోవాలని శుక్రవారం సిపిఎం నాయకులు స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అంద జేశారు. గత వైకాపా లన ఐదు సంవత్స రాలలో వేల కోట్ల రూపాయల భారాన్ని వివిధ పద్ధతుల ద్వారా విద్యుత్ వినియోగదారులపై మోపడం జరిగిందని, కేంద్ర ప్రభుత్వ వినాశ కర విద్యుత్ విధానాన్ని అమలు చేయడం జరిగిందని అందులో భాగంగా స్మార్ట్ మీటర్లు, వ్యవసాయ పంపు సెట్లకు మీటర్ల ఏర్పాటు చేయాలని నిర్ణయించడం జరిగిం దన్నారు. అప్పటి ప్రతిపక్ష పార్టీ ప్రజలపై మోపుతున్న భారాన్ని అడ్డుకుంటామని స్మార్ట్ మీటర్లు ఏర్పా టు చేసిన ధ్వంసం చేయాలని ప్రజలకు పిలుపు ఇవ్వడం జరిగిందని అన్నారు. అధికారంలోకి వచ్చాక కూటమి ప్రభుత్వం అదే విధానాన్ని చేపట్ట డం దారుణం అన్నా రు. పెరిగిన విద్యుత్ భారాలను ప్రజలతో పాటు పరిశ్రమలు భరించలేని పరిస్థితి నెలకొందని విద్యుత్ భారం భరించలేక గత 42 సంవత్సరాలుగా హిందూపురంలో వేలాది మంది కి ఉపాధి కల్పిస్తున్న ఫ్రీ కాట్ పరిశ్రమ మూత పడిందన్నారు. వీటితో పాటు వందలాది చిన్న పరిశ్రమలు మూతప డ్డాయన్నారు. ప్రస్తుతం పరిశ్రమలు,





వాణిజ్య వినియోగ దారులకు ప్రీపెయిడ్ మీటర్లు బిగిస్తున్నారని భవిష్యత్తులో గృహా లకు ఏర్పాటు చేసే అవకాశం ఉంద న్నారు. తద్వారా సొమ్ము చెల్లిస్తేనే విద్యుత్ సరఫరా జరి గే విధానం అమలు లోకి వస్తుందని తద్వారా నిరుపేదలు తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సి వస్తుం దన్నారు. మీటర్ల ఏర్పాటు భారాన్ని వినియోగదారులు భరించాల్సి ఉంటుం దని అన్నారు. సర్దు బాటు ట్రూ అప్ చార్జీలు స్మార్ట్ మీటర్ల ఏర్పాటు విద్యుత్ వినియోగదారులపై అదనపు భారం మోపుతుంది అన్నా రు. ఈ విధానాలను తక్షణమే ఉపసం హరిం చుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సత్య సాయి జిల్లా సిపిఎం కార్యవర్గ సభ్యులు నరసింహులు, మండల కార్యదర్శి ఆటో పెద్దన్న, బండల వెంకటేష్, బాబ్జాన్, పోతులయ్య, చాం ద్బాషా, వెంగముని తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి విజిలెన్స్.. వినియోగదారుల రక్షణ కమిటీలు ఏర్పాటు చేయండి...

### మంత్రి నాదెండ్ల మనోహర్ ని కోరిన రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమైక్య ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : వినియోగదారులకు సరైన సేవలు అందాలంటే రాష్ట్ర స్థాయి విజిలెన్స్ కమిటీలు, వినియోగదారుల రక్షణ మండల కమిటీలను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర వినియోగదారుల వ్యవహారాలు శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కి శుక్రవారం అమరావతిలోని మంత్రి కార్యాలయంలో ప్రత్యేకంగా కలిసి పలు సమస్యలపై ఒక నివేదిక ఇవ్వడం జరిగిందని రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్ తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రితో మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా కొత్త జిల్లాలలో వినియోగదారుల సేవ కేంద్రాలను ఏర్పాటు చేయాలని అంతేకాక రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లాలోనూ జిల్లా విజిలెన్స్ కమిటీ , జిల్లా వినియోగదారుల రక్షణ మండల , ధరల నియంత్రణ కమిటీల సమావేశాలను క్రమం తప్పకుండా జరిగే లాగా చూడాలని మంత్రిగారిసి కోరడం జరిగిందని తెలియజేశారు. అనంతరం కల్తీ ఆహారం, తీసుకోవాల్సిన చర్యలపై అసెంబ్లీలో సైతం ప్రస్తావించడాన్ని శుభ పరిణామంగా మంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు. అందుకు మంత్రి నాదెండ్ల మనోహర్ సానుకూలంగా స్పందించినట్లు రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్ తెలియజేశారు.

# ఉత్తమ మహిళకు సన్మానం



తనకల్లు, మేజర్ న్యూస్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించు కొని ఉత్తమ మహిళ అవార్డు ఎంపికైన మండల కేంద్రానికి చెందిన తోట సరోజ మ్మకు శుక్రవారం చౌడేశ్వరి మండల సమైక్య ఆధ్వర్యంలో దుశ్యాలవ పూల మాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా టైలరింగ్ కేంద్రం ఏర్పాటు చేసి అనేకమంది మహి ళలకు ఉపాధి కల్పిం చడంతోపాటు అనేక సేవా కార్యక్రమాలలో పాల్గొన్నందుకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మార్కాపురంలో ఉత్తమ మహిళ అవార్డు చేసిన సందర్భంగాచౌడేశ్వరి మండల సమైక్య నందు సన్మానం చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం జయంతి, సీసీలు, బిఓడిలు అకౌంటెంట్ మంజుల, రైతు మిత్ర నళిని , బిఓడి మెంబర్స్ అవునా తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ల పంపిణీ సిబ్బందితో ఎంపీడీఓ సమావేశం



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ సమావేశం మందిరంలో మండల వ్యాప్తంగా పింఛన్లు పంపిణీ చేసే సిబ్బందితో ఎంపీడీఓ భాస్కర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ భాస్కర్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఉన్న 19 పంచాయతీలలోనూ అన్ని రకాల పింఛన్ల కలిపి 6307 ఉండగా వాటికి సంబంధించి 2 కోట్ల 89 లక్షల 63వేల 500 రూపాయలు నిధులు డ్రా చేయనున్నట్లు తెలియజేశారు. 1వ తేదీన ప్రభుత్వ ఆదేశాలు మేరకు పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఉంటుందని తెలియజేశారు.

### మూడేళ్లుగా సర్వసభ్య సమావేశం వైపు

# అడుగుపెట్టని ప్రజా ప్రతినిధులు

**- ఒకరి స్థానంలో మరొకరు సమావేశానికి హాజరు - అయినా పట్టించుకోని అధికారులు**

**- నామమాత్రంగా ముగిసిన మండల సర్వసభ్య సమావేశం**

**తలుపుల, మేజర్ న్యూస్:** మండలంలో ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులు మండల సర్వసభ్య సమావేశానికి హాజరై ప్రజల ఎదుర్కొంటున్న ఇబ్బందులు సమస్యలు అభివృద్ధి గురించి చర్చించి మండల అభివృద్ధి చొరవ చూపుతారని ప్రజల ఆశించారు. మూడేళ్లుగా ప్రజా ప్రతినిధులు సమావేశాలకు డుమ్మ కొట్టడం వారి స్థానాల్లో వారి భార్యలు, భర్తలు, కుమారులు సమావేశానికి హాజరు కావడం. ఇది మూడేళ్లుగా మండల సర్వసభ్య సమావేశంలో జరుగుతున్న తీరు. ప్రజాప్రతినిది కాకుండా ఇతరులు ఎవరు వచ్చినా సమా వేశంలోకి రాకూడదని నిబంధనలో ఉన్న అధికారులు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైనట్లు మండల వాసుల ఆరోపణ. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపీడీవో రామా నాయక్ ఆధ్వర్యంలో ఎంపీపీ మహమ్మద్ రఫీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశం కూడా ఎప్పటిలాగాని మమ అనిపిస్తూ ముగింపు పలికారు. మండలంలోని ప్రజలు తమ గ్రామ సమస్యలు వారి



సమస్యలు పరిష్కరిస్తారని ఆశగా ఎదురు చూడడమే తప్ప ఇలాంటి సమావేశాలు ఎన్ని జరిగినా అవి నిరుపయోగమేనని మండల వాసులకు ఇప్పుడిప్పుడే అర్థమ వుతోంది. శుక్రవారం జరిగిన సమావేశానికి మండల శాఖ అధికారులు పాల్గొన్నారు. ప్రజా ప్రతినిధులు అడగకపోయినా తమ శాఖల పరిధిలో జరుగుతున్న అభివృద్ధిని ఇతర విషయాలను సమావేశంలో తెలపడం వారి వంతుగా మారింది. మండలం ఎటు పోతే ఏముంది.. మేము ప్రజాప్రతినిధులుగా ఉంటాం అంటూ వారు హాజరుకాని తీరును మండల ప్రజలు తూర్పార పడుతు న్నారు. వచ్చే సమా వేశానికైనా ప్రజా ప్రతి నిధుల్లో మార్పు వచ్చి వచ్చే సమావేశానికైనా వారి బంధువులు భార్యలు కాకుండా నేరుగా వారే వచ్చి సమస్యలు పరిష్కారానికి బాధ్యత తీసుకుంటారని మండల ప్రజలు ఎదురుచూస్తున్నారు. ఈ సమావేశంలో ఎంఈఓ వెంకట రాముడు, ఏవో షాదాబ్, వైద్యాధికారి అల్తాఫ్, ఆర్ఐ శ్రీనివా సులు, ఆర్థ బ్ల్యూఎస్ జయమ్మ, ఐసిడిఎస్ సూపర్వైజర్ దీప, ఏబీఎన్ బాబ్జి, అధికారులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లా
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కళ్యాణ దుర్గం, శెట్టూరు, కంబదూరు,
బ్రహ్మసముద్రం, యాడికి, అమడగూరు,
గుడిబండ, అమరాపురం, కనగానపల్లి

### ఉప ఎన్నికల్లో అడ్డదారుల్లో నెగ్గేందుకు ప్రయత్నించిన

# అధికార పార్టీకి గట్టి దెబ్బ..

**- వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి**

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్:** రాష్ట్ర వ్యాప్తంగా స్థానిక సంస్థల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి తిరుగులేని మెజార్టీ ఉందని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. అయినా అధికార పార్టీ నేతలు దాడులు, దౌర్జన్యాలు చేసి ఉప ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూశారని మండిపడ్డారు. రామగిరి ఎంపీపీ ఉప ఎన్నిక నేపథ్యంలో అనంతపురంలో జెడ్పీ చైర్పర్సన్ గిరిజ మ్మను శుక్రవారం పోలీసులు హౌస్ అరెస్ట్ చేయ డంతో వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆమెను పరామర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ చంద్రబాబు పరిపాలన సాగుతోందని మండిపడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా స్థానిక సంస్థల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి బలం ఉన్నా బెదిరింపులు, అక్రమ కేసులు, ప్రలోభా లకు గురి చేస్తూ కూటమి ప్రభుత్వం అరాచకాలు సృష్టిస్తోందన్నారు. సంఖ్యా బలం లేకున్నా గెలవడా నికి అడ్డదారులు తొక్కుతోందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 50 చోట్ల ఉప ఎన్నికలు జరిగితే అడుగడుగునా అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని, అయినా వైసీపీ ఎంపీటీసీలు భయపడలేదన్నారు. 39 స్థానాల్లో ఏకగ్రీవంగా విజయం సాధించారని, సుమారు 11,



12 చోట్ల అధికారాన్ని అడ్డుపెట్టుకుని కూటమి నేత లు గెలిచారన్నారు. అధికార పార్టీ నేతలు ఎన్ని ప్రలోభాలకు గురి చేసినా, అధికార దర్పం ప్రదర్శిం చినా ఎక్కడా వెనక్కి తగ్గకుండా విశ్వసనీయత చూపిన ఎంపీటీసీలు అందరికీ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. శ్రీసత్యసాయి జిల్లాలోని రామగిరి, గాండ్లపెంటలో అక్కడి ఎమ్మెల్యేలు పరిటాల సునీత, కందికుంట వెంకటప్రసాద్‌లు ఎన్నికలు జరగకుండా చేయడం దురదృష్టకరమన్నారు. ప్రజాప్రతినిధులు దౌర్జన్యాలపై కాకుండా జిల్లా అభివృద్ధి, సూపర్ సిక్స్ హామీల అమలుపై శ్రద్ధ పెట్టాలని హితవు పలికారు. పరిటాల కుటుంబం ఎప్పుడు అధికారంలో ఉన్నా పోలీసులను అడ్డుపెట్టుకుని గెలవాలని ప్రయత్నిస్తారని అన్నారు. అనంతపురం జిల్లాలో ఇక్కడి కలెక్టర్, ఎస్పీలు గట్టిగా నిలబడడంతో ఉప ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని గుర్తు చేశారు. శ్రీసత్యసాయి జిల్లాలో కలెక్టర్, ఎస్పీలు ఎందుకు ఉదాసీనంగా వ్యవహరించారని ప్రశ్నించారు. పెనుకొండలో రాప్తాడు మాజీ ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి, జెడ్పీ చైర్పర్సన్ గిరిజమ్మ, వైసీపీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ పట్ల పోలీసులు వ్యవహరించిన తీరు బాధాకరమన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగుతుందని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ సత్తా చాటుతామని స్పష్టం చేశారు

## జాతీయపక్షి నెమలిని పెంచడం నేరం

**- ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఆంజనేయులు**

రాయదుర్గం, మేజర్ న్యూస్: అడవులు, వనాల్లో స్వేచ్ఛగా విహరించాల్సిన జాతీయ పక్షి నెమళ్లను పెంపకం పేరుతో నిర్బంధించి పెంచడం చట్టరీత్యా నేరమని ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఆంజనేయులు అన్నారు. పట్టణంలోని శాంతినగర్, వాణి స్కూల్ సమీపంలో ఫరూక్ అనే వ్యక్తి తన ఇంట్లో కోళ్లతో పాటు రెండు నెమళ్లను పెంచుతున్నాడు. ఈ విషయన్ని స్థానికుల ద్వారా తెలుసుకున్న ఎఫ్‌బీఓ ఆంజనేయులు శుక్రవారం వెళ్లి పరిశీలిం చారు. గత మూడు నెలలుగా పెంచుతున్నట్లు ఇంట్లోని మహిళలు తెలిపారు. ఫరూక్ డి.హీరేహాళ్ మండలంలో ఓబుళాపురం వద్ద నున్న బీఐఓపీ ఐరన్ ఓర్ ఫ్యాక్టరీలో సూపర్వైజర్ గా విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదే ప్రాంతంలో నెమలి గుడ్లు దొరకడంతో వాటిని కోళ్లకు వేసి పొదిగించగా చిన్న పిల్లల వయసు నుండి ఇప్పటి వరకు నెమళ్లు కోళ్లతోనే ఉంటున్నాయని, బయటకు వెళ్లడం లేదని తెలిపారు. మాకు తెలియక పెంచామని , నమాజు కు వెళ్ళిన ఫరూక్ వచ్చిన తరువాత వాటిని తీసుకెళ్లాలని వారు బీఎఫ్ఓకు తెలిపారు. ఆ నెమళ్లను ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు అడవుల్లో వదిలి, అందుకు సాక్ష్యంగా వీడియోలు కూడా తీసి ఉన్నతధికారులకు పంపిస్తామని ఆయన తెలిపారు. కాగా నెమళ్లు, జింకలు తదితర వన్యప్రాణులను పెంచడం, వధించడం,నిర్బంధించడం చట్టరీత్యా నేరమని, వన్యప్రాణులను కాపాడి ప్రకృతిని కాపాడుకోవాలని ఆయన ప్రజలకు తెలియజేశారు.



## వడదెబ్బపై ప్రజలకు అవగాహన

**- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా ఫిరోజా బేగం.**

ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని దర్శనమల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, రావులచెరువు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఫిరోజా బేగం, డిఐఓ దగ్గర శ్రీనివాసరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గల పలు రికార్డులను వారు తనిఖీ చేశారు. వేసవికాలంలో ప్రజలు ఏ విధంగా ఉండాలి, తీసుకోవలసిన జాగ్రత్తలు గూర్చి ప్రజలకు తెలపాలని, ముఖ్యంగా వడదెబ్బ గూర్చి కూడా తెలియజేయాలని వారు తెలిపారు. ల్యాబ్ రికార్డులను తనిఖీ చేసి తగు సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. తదుపరి ఇమ్యునేషన్, ఎన్‌సిడి, ఆర్‌సి హెచ్ ప్రోఫార్మెన్స్, పి ఎంజె ఏ వై కార్డ్స్ డెలివరీస్ గూర్చి ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో నాగేంద్ర నాయక్, వైద్యులు డాక్టర్. దిలీప్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.



## ఇంధన సర్దుబాటు, ట్రూ ఆఫ్ ఛార్జీలను రద్దు చేయాలని సిపిఎం ఆందోళన

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది కాలంలోనే రెండుసార్లు విద్యుత్తు సర్దుబాటు చార్జీల పేరుతో రూ. 15.485 కోట్ల భారాన్ని ప్రజలపై మోపడం దుర్మార్గపు చర్యగా సిపిఎం మండల కార్యదర్శి మధుసూదన్, ప్రాంతీయ కార్యదర్శి రంగారెడ్డి విమర్శించారు. ఇంధన సద్దుబాటు, ట్రూ అప్ చార్జీలలో రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. సంబంధిత వినతి పత్రాన్ని రెవెన్యూ అధికారులకు అందజేశారు. సఖి ఒప్పందాన్ని రద్దుచేసి, స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఉపసంహరించుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు. ప్రతిపక్ష హోదాలో ఉన్నప్పుడు సర్దుబాటు చార్జీలను తీవ్రంగా విమర్శించిన తెదేపా, జనసేన నాయకులు ప్రస్తుతం అధికారంలో ఉన్నారని, కూటమి ప్రభుత్వం కూడా విద్యుత్ చార్జీలను పెంచి పేద ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. విద్యుత్ చార్జీల భారానికి గత ప్రభుత్వమే కారణమని సాకులు చెప్పడం సరైన విధానం కాదని గుర్తు చేశారు. ప్రతి యూనిట్ కు నెలకు రూ.1.46ల నుంచి రూ. 1.65లు అదనంగా చెల్లించాల్సి వస్తోందని వాపోయారు. 2024 -25 సంవత్సరానికి సంబంధించి మరోసారి సర్దుబాటు చార్జీల భారం మోపేందుకు ప్రభుత్వం ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోందని, అలాంటి ముందస్తు




చర్యలు విడనాడాలని తెలిపారు. గత వైకాపా ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో రూ వేలకోట్ల భారం వేయడమే కాకుండా కేంద్ర ప్రభుత్వ వినాశకర విద్యుత్ విధానాలను అమలు చేసినట్లు దుయ్యబట్టారు. అందులో భాగంగానే స్మార్ట్ మీటర్లు, వ్యవసాయ పంపు సెట్లకు మీటర్ల ఏర్పాటు చేయాలన్న నిర్ణయాన్ని అమలు చేసినట్లు గుర్తు చేశారు. ఆదాని కంపెనీ ప్రయోజనాల కోసం సెకి సంస్థతో చేసుకున్న ఒప్పందాలు రాష్ట్ర ప్రజలపై నిరంతరం విద్యుత్ భారాన్ని మోపే కుట్రగా అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం స్మార్ట్ మీటర్ల ఏర్పాటు, వ్యవసాయ పంపు సెట్లకు మీటర్ల ఏర్పాటు ప్రతిపాదనను తక్షణమే ఉపసంహరించు కోవాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెద్ద ముష్టూర్ వెంకటేశులు, సీనప్ప, సిద్ధప్ప, మురళి, వీరాంజనేయులు, సుంకన్న, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ముస్లింలకుకి రంజాన్ తోఫా అందించిన చంద్రాచెర్ల హరి..

అనంతపురం విద్య మేజర్ న్యూస్

రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతూ.. బహుజన యువసేన రాష్ట్ర అధ్యక్షులు చంద్ర చర్ల హరి రంజాన్ తోఫా అందించారు. ఆకలి విలువ ప్రతి ఒక్కరికి తెలియాలన్న ప్రధాన ఉద్దేశమే రంజాన్ మాసంలో పాటించే రోజా అని ఆయన పేర్కొన్నారు. మానవ సేవే మాధవ సేవగా భావించి పేద ముస్లిం కుటుంబాలకు చంద్ర చర్ల హరి స్వగృహంలో రంజాన్ మాసం చివరి శుక్రవారం 100 పేద ముస్లిం కుటుంబాలకు బియ్యం, కంది బేడలు, గోధుమపిండి, ఉప్మా రవ్వ, తెల్ల గడ్డలు, సేమియా ప్యాకెట్, చక్కెర, పామాయిల్ ప్యాకెట్ నెయ్యి ప్యాకెట్ పసుపు పొడి కారంపొడి ధనియా పొడి, ద్రాక్ష గోడంబి ఉప్పు మసాలాపొడి ఎర్రగడ్డలు వంకాయలు, పచ్చిమిరపకాయలు సరుకులతో కూడిన రంజాన్ తోఫా అందించారు. భారతదేశ సర్వమత సమ్మేళనం అని ఉగాది రంజాన్ రెండు పండుగలు ఒకరోజు వ్యవధిలో రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ఓబయ్య, ఎల్ఐసి నాగభూషణం, రమేష్, దౌలా, రమణారెడ్డి, శ్రీకాంత్, డైమండ్ మార్ట్ నిర్వాహకులు జావిద్ లకు హరి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో భాష, రిజ్వాన, రఫీ, శ్రీకాంత్, శశి గంగరాజు నాని తదితరులు పాల్గొన్నారు.



## పుట్టినిల్లు ఆశ్రమానికి వాటర్ ప్యూరిఫైడ్ వితరణ...

అనంతపురం విద్య మేజర్ న్యూస్

నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం చేస్తున్న సేవలను అభినందిస్తూ గుర్రం ఫ్యామిలీ కుటుంబ సభ్యులు ప్యూరిఫైడ్ వాటర్ ఫిల్టర్ మిషనరీని అందజేశారు. గుర్రం మహేష్ వారి సతీమణి మాధురి వారి కుమార్తె వామిక వచ్చి పుట్టినిల్లు ఆశ్రమంలో ప్యూరిఫైడ్ వాటర్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గుర్రం మహేష్ అమ్మ శేషమ్మ వర్ధంతి సందర్భంగా రూ. 28, 000 విలువచేసే ఈ ప్యూరిఫైడ్ వాటర్ మిషనరీని విరాళంగా అందించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ.. పుట్టినిల్లు ఆశ్రమంలో ఇప్పటికే విద్యార్థులకు ఉచితంగా ట్యూషన్ చెబుతున్నామన్నారు. విద్యార్థులకు, ఆశ్రమంలో ఉన్న వృద్ధులకు, చిన్నారులకు ఈ వాటర్ ప్యూరిఫైడ్ మిషనరీ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. వేసవికాలంలో ఈ మిషనరీని ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. దాతల సహాయం ఎప్పటికీ మరువలేనిదని, ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నామంటే దానికి కారణం దాతలేనని గుర్తు చేసుకున్నారు. దాతలు సహకారం ఉంటే మరింత మంది పేదలకు సహాయం చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సజావుగా పదవ తరగతి పరీక్షలు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** శుక్రవారం జరిగిన బయాలజీ సైన్స్ పరీక్షకు 13మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని ఎంఈఓ మల్లారెడ్డి తెలిపారు. ఎంఈఓ మాట్లాడుతూ మండల కేంద్రంలో రెండు పరీక్ష కేంద్రాల్లో పరీక్షలు నిర్వహిస్తున్నామని, 1.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, 2.శ్రీ శ్రీనివాస విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, రెండు పరీక్ష కేంద్రాలలో442 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 429 మంది విద్యార్థులు పరీక్షలు రాయడం జరిగిందని, 13మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాలేదని ఎంఈఓ తెలిపారు.

## నూతన రథం నిర్మాణానికి విరాళం



**కూడేరు మేజర్ న్యూస్:** స్థానిక మండల కేంద్రంలోని కూడేరు గ్రామం నందు వెలిసిన శ్రీ జోడి లింగాల సంగమేశ్వర స్వామి ఆలయం నూతన రథం నిర్మాణం కొరకు దాతలు భారీగాకదిలివస్తున్నారు, కీర్తి శేషులు ఈడిగ కూరగాయల వ్యాపారి నాగభూషణం గౌడ్, ఆయన జ్ఞాపకార్థం వీరి భార్య వెంకటేశ్వరమ్మ, కుమారుడు చంద్రశేఖర్ గౌడ్, కోడలు వరలక్ష్మి, మనమండ్లు జ్ఞానేశ్వర్ గౌడ్, నితీష్ గౌడ్, నూతన రథం నిర్మాణం కొరకు 25,516 రూపాయలు విరాళంగా కార్యనిర్వాహకులైన గ్రామ పెద్దలకు అందజేశారు, ఈ సందర్భంగా విరాళాలు అందజేసిన దాతలకు రథం నిర్వాహకులైన పెద్దలు ఆలయ అర్చకుడు మహేష్ స్వామి వారిని శాలువాలతో అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నూతన రథం కార్యనిర్వాహకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## స్మశాన వాటికను వేరే చోటుకు మార్చండి : జి కొట్టాల గ్రామవాసులు



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు మండల పరిధిలోని జి కొట్టాల గ్రామ సమీపంలో గల ఎస్ఎస్ ట్యాంక్ దగ్గర ముస్లింలకు ఏర్పాటు చేయించిన స్మశాన వాటిక ప్రజలకు, ఆ చుట్టూ ప్రక్కల ఉన్న ఇండ్లకు చాలా ఇబ్బందికరంగా ఉందని కొట్టాల గ్రామ వాసులు శుక్రవారం మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్కడ ఉన్న చెరువులు రాబోవు కాలంలో పర్యావరణ కాలుష్యానికి ఇబ్బందికరంగా తయారవుతాయని, అక్కడ ఉన్న పూలు తదితర సామాగ్రి ఎండిన తర్వాత నీటిలో కలిసి పర్యావరణాన్ని, నీటిని కాలుష్యం చేస్తాయన్నారు. కావున ఈ స్థలాన్ని మరి ఎక్కడైనా కేటాయించవలసిందిగా కమిషనర్ కు మనవి చేశారు.

## రద్దు చేసిన ఆర్టీసీ సర్వీస్‌లు పునరుద్దరించండి

### జోనల్ చైర్మన్ పూల నాగరాజుకు విన్నపం

**కుందుర్పి, మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గంలో డిపో నుండి కుందుర్పి మీదుగా కర్ణాటక వెళ్లే అంతరాష్ట్ర ఆర్టీసీ బస్సు సర్వీసులను తిరిగి పునరుద్ధరించాలంటూ కడప ఆర్టీసీ రిజినల్ చేర్మెన్ పూలనాగరాజుకు విన్నవించారు. ప్రజలకు సౌకర్యాప్తంగా ఉండేందుకు కళ్యాణదుర్గం ఆర్టీసీ డిపో నుండి ఉదయం బయలుదేరి కళ్యాణదుర్గం, శెట్టూర్, కుందుర్పి మండలాల మీదుగా కర్ణాటక రాష్ట్రంలోని రెండవ బొంబాయిగా పిలువబడే చెల్లికేర సిటీకు వెళ్లే ఫోర్ సింగల్ అంతరాష్ట్ర సర్వీసు, మరియు కుందుర్పి నుండి ఉదయం ఐదు గంటలకు బయలుదేరే చెల్లికెరకి ప్రజలను చేర్చే మరో అంతరాష్ట్ర సర్వీసును వెంటనే పునరుద్దించాలని కడప ఆర్టీసీ చైర్మన్ పూల నాగరాజుకు చరవాణి ద్వారా ప్రజలు విన్నవించారు. ఇప్పుడున్న ఆర్టీసీ డిఎం ప్రజల సౌకర్యం గతంలో ఏర్పాటు చేసిన సర్వీసులను తొలగిస్తూ ప్రయాణికులకు చాలా ఇబ్బందులు కలగజేస్తున్నారని ఈ విషయంపై పలు సార్లు మండల సర్వసభ్య సమావేశాల్లో సభ దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఎలాంటి ఉపయోగం లేదన్నారు. కళ్యాణదుర్గం ఆర్టీసీ డిపో మేనేజర్ తన వైఖరిని మార్చుకుని ప్రజా అవసరాలు దృష్టిలో పెట్టుకొని గతంలో నడుస్తూ రద్దు చేయబడిన అంతరాష్ట్ర సర్వీస్ లను వెంటనే పునరుద్ధరించాలని వారు కోరారు.

# కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు

### - ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయ్ భాస్కర్

అనంతపురం విద్య మేజర్ న్యూస్ :

**గత** ప్రభుత్వం లో ఉద్యోగులకు పెండింగ్ లో ఉన్న బకాయిలను విడతల వారీగా చెల్లిస్తున్న కూటమి ప్రభుత్వానికి నల్లపల్లి విజయ్ భాస్కర్ పత్రికాముఖంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వం లో పెండింగ్ లో ఉన్న 20 వేల కోట్ల బకాయిల లో కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన 10 నెలల్లో పి ఎఫ్, ఎ పి జి ఎల్ ఐ, సి పి ఎస్ మ్యాచింగ్ అమౌంట్ అన్ని కలిసి 7 వేల 200 కోట్లను మంజూరు చేయడం హర్షనీయం అన్నారు. పెండింగ్ బకాయిల విడుదల కావడం తో పదవీ విరమణ పొందిన ఉద్యోగులు చాలా సంతోష పడుతున్నారని, ఇతర బకాయిలు కూడా సౌలభ్యాన్ని బట్టి మంజూరు చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ప్రకటించడం హర్షనీయమన్నారు. గత 11వ పి ఆర్ సి లో ఉద్యోగులకు చాలా నష్టం జరిగిందని, 12 వ పి ఆర్ సి లో ఉద్యోగులు అందరికీ న్యాయం




జరిగేలా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. 12 వ పిఆర్ సి కమీషన్ ను నియమించి ఉద్యోగ సంఘాల అభిప్రాయాలే కాకుండా క్షేత్ర స్థాయి లో ఉద్యోగుల అభిప్రాయాలు తీసుకుంటే ఉద్యోగులం దరికీ మరింత న్యాయం జరుగుతుందని అభిప్రాయం వ్యక్తం చేసారు. పెండింగ్ లో ఉన్న మూడు కరువుభత్యాలను, సరెండర్ లీవులు, ఇంటీరియమ్ రిలీఫ్ ను వీలైనంత త్వరగా మంజూరు చేస్తే విధుల లో ఉన్న ఉద్యోగులకు మరింత మేలు జరుగుతుందని విజయ్ భాస్కర్ కూటమి ప్రభుత్వాన్ని కోరారు.

# కణితిని బన్నేరుఘట్ట రోడ్డు ఫోర్టిస్ ఆసుపత్రిలోని శస్త్రచికిత్స విజయవంతం

## - పాట్స్ పఫ్ఫీ ట్యూమర్, ఫ్రంటల్ సైనస్ ఇన్ఫెక్షన్‌తో కూడిన అరుదైన, తప్పనిసరిగా శస్త్రచికిత్స చేయవలసిన పరిస్థితి



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపురం నుంచి వచ్చిన 54 ఏళ్ల వ్యక్తికి బెంగళూరు బన్నేరుఘట్ట రోడ్డు ఫోర్టిస్ ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్సను విజయవంతంగా పూర్తి చేశారు. నిమ్మకాయ పరిమాణంలో ఉన్న కణితిని తొలగించేందుకు సంక్లిష్టమైన శస్త్రచికిత్సను నిపుణులు చేశారు. వైద్య పరీక్షల్లో అతనికి పాట్స్ పఫ్ఫీ ట్యూమర్ ఉన్నట్లు నిర్ధారణ కాగా, ఇది ఫ్రంటల్ సైనస్ ఇన్ఫెక్షన్‌తో కూడిన అరుదైన, తప్పనిసరిగా శస్త్ర చికిత్స నిర్వహించ ˇవలసిన పరిస్థితి. లిబెంగళూరు బన్నేరుఘట్ట రోడ్డులోని ఫోర్టిస్ ఆసుపత్రిలోని కోక్లియర్ ఇంప్లాంట్, స్కల్ బేస్ సర్జన్, సీనియర్ కన్సల్టెంట్ %-% ఇఎన్‌టి వైద్యుడు డాక్టర్ సుషీన్ దత్, బన్నేరుఘట్ట రోడ్డు ఫోర్టిస్ ఆసుపత్రిలో ఓటోరినోలారిన్జాలజీ కన్సల్టెంట్ డాక్టర్ అభిషేక్ ఎస్‌లి నేతృత్వంలోని వైద్య నిపుణులు ఆయనకు సంక్లిష్టమైన శస్త్రచికిత్సను చేశారు. ఐదు రోజులు ఆసుపత్రిలో వైద్యుల పర్యవేక్షణలో విశ్రాంతి అనంతరం ఆయన డిశ్చార్జ్ అయ్యారు. అనంతపురానికి చెందిన షామ్ (అసలు పేరు కాదు) అనే రోగి నుదిటిపై వేగంగా పెరుగు తున్న, చాలా బాధాకరమైన వాపును ఎదుర్కొన్నారు. అది కేవలం మూడున్నర వారాలలోనే నిమ్మకాయ పరిమాణంలోకి విస్తరించింది. వాపు నానాటికీ పెరిగిపోతుండడంపై ఆయన ఆందోళన చెందారు. తన స్వస్థలంలోని వైద్యం చేయించుకునేందుకు ప్రయత్నించారు. స్థానిక వైద్యుల కన్సల్టేషన్, వైద్య పరీక్షల అనంతరం, అధునాతన చికిత్స కోసం ఆయనను బెంగళూరులోని ఫోర్టిస్ ఆసుపత్రికి పంపించారు.
ఫోర్టిస్ ఆసుపత్రికి చేరుకున్న తర్వాత, ఇన్ఫెక్షన్ మెదడుకు వ్యాపించిందో లేదో నిర్ధారించేందుకు మాగ్నెటిక్ రెసొనెన్స్ ఇమేజింగ్ (%వీ=×%)తో సహా సమగ్ర వైద్య పరీక్షలు నిర్వహించారు. నుదిటిలో ఉన్న సైనస్, ఫ్రంటల్ సైనస్ వెనుక గోడకు వ్యతిరేకంగా వాపు ఉబ్బి ఉన్నట్లు వైద్య పరీక్షల ఫలితాల్లో తేటతెల్లమైంది. ఇన్ఫెక్షన్ ఇంకా మెదడుకు చేరుకోలేదని, సైనస్ ఫ్రంటల్ లోబ్‌కు దగ్గరగా ఉండటంతో ఇది గణనీయమైన ప్రమాదాన్ని కలిగిస్తుందని వైద్యులు గుర్తించారు. కేసు తీవ్రతను అర్థం చేసుకుని, డాక్టర్ సుషీన్ కచ్చితమైన చికిత్సను, సమస్యను ప్రభావవంతంగా పరిష్కరించేందుకు శస్త్రచికిత్సా విధానాన్ని సిఫార్సు చేశారు. ఈ కేసు వివరాలను బెంగళూరులోని బన్నేరుఘట్ట రోడ్డు ఫోర్టిస్ హాస్పిటల్‌లోని సీనియర్ కన్సల్టెంట్ %-%ఇఎన్‌టి, కోక్లియర్ ఇంప్లాంట్, స్కల్ బేస్ సర్జన్ డాక్టర్ సుషీన్ దత్ వివరిస్తూ, "మేము మిశ్రమ విధానాన్ని (ఓపెన్ మరియు ఎండోస్కోపిక్) ఎంచుకున్నాము. నుదిటి పైన కచ్చితమైన కోతతో మెరుగైన యాక్సెస్‌ను పొందేందుకు, ఇన్‌ఫెక్షన్ కణజాలాన్ని పూర్తిగా తొలగించవలసిన ఉంటుందని మేము నిర్ధారించుకున్నాము. మెదడు నుంచి సైనస్‌ను వేరు చేసే కణజాలం పలుచని పొరను ఇన్ఫెక్షన్ చీల్చకుండా చూసుకోవాలి. మెదడును కాపాడుతూనే ఇన్ఫెక్షన్‌ను క్లియర్ చేసేందుకు మేము చాలా జాగ్రత్తగా పనిచేశాము" అని వివరించారు. బెంగళూరులోని ఫోర్టిస్ హాస్పిటల్స్ బిజినెస్ హెడ్ అక్షయ్ ఓలేటి మాట్లాడుతూ, "ఫోర్టిస్ ఆసుపత్రిలో, వినూత్న చికిత్సలు, వ్యక్తిగతీకరించిన రోగి సేవల ద్వారా అత్యున్నత ప్రమాణాల సంరక్షణను అందించేందుకు మేము కట్టుబడి ఉన్నాము. ఈ కేసు విజయవంతమైన ఫలితం, అధునాతన సాంకేతికత, నిపుణుల క్లినికల్ జోక్యంతో సంక్లిష్ట వైద్య పరిస్థితులను పరిష్కరించడంలో మా అంకితభావాన్ని హైలైట్ చేస్తుంది. మా రోగులు వారి కోలుకునే ప్రయాణంలో మద్దతు ఇవ్వడం, ఆరోగ్య సంరక్షణ శ్రేష్ఠతలో స్థాయిని పెంచడం కొనసాగించడం మాకు గర్వకారణం" అని తెలిపారు.

# హంద్రీనీవా కాలువ లైనింగ్ పనులను ఉపసంహరించుకోవాలి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : హంద్రీనీవా ప్రాజెక్టు ప్రయోజనాలకు సమాధి కట్టే కాలువ లైనింగ్ పనులు రద్దుచేసి, రోజుకు ఒక టిఎంసి ప్రవాహ సామర్థ్యానికి కాలువ వెడల్పు చేయాలని కోరుతూ జలసాధన సమితి ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలోని బార్ అసోసియేషన్ కార్యాలయంలో న్యాయవాదులు కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు మాట్లాడుతూ గత ఐదారు సంవత్సరాల నుండి హంద్రీనీవా ప్రాజెక్టు ద్వారా నీళ్లు వస్తున్నప్పటికీ ఆశించిన ప్రయోజనం నెరవేరలేదన్నారు. కేవలం కొన్ని చెరువులు మాత్రమే నీరు ఇస్తున్నారని, ఈ సంవత్సరము 27 టీఎంసీలు రాగా అందులో ఉమ్మడి అనంతపురం జిల్లాకు 24 టీఎంసీలు వచ్చాయని, ఉమ్మడి జిల్లాలో 2500 చెరువులు ఉండగా 89 చెరువులకు మాత్రమే నీరు ఇచ్చారని, ప్రతి సంవత్సరము ఈ విధంగా కొన్ని చెరువులు కు మాత్రమే నీరు ఇస్తే ఆశించిన ప్రయోజనం నెరవేరదన్నారు. హంద్రీనీవా కాలువ లైనింగ్ పనులను రద్దు, ఒక టీఎంసీ కి కాలువను వెడల్పు చేయాలని మడకశిర బ్రాంచ్ కెనాల్ ద్వారా265 చెరువులకు నీళ్లు ఇవ్వాల్సి ఉండగా, కేవలము35-40 చెరులకు మాత్రమే నీరుస్తున్నారు. మడకశిర బ్రాంచ్ కెనాల్ ను1500 క్యూసెక్కులకు వెడల్పు చేయాలని, ఇందుకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకునే విధంగా కృషి చేయాలని న్యాయవాదులు కోరారు. నేటికైనా రాజకీయ నాయకులు కళ్ళు తెరవాలని, ఉమ్మడి అనంతపురం జిల్లాలో వ్యవసాయాన్ని బతికించడం కోసం కరువులు వలసలు రైతుల ఆత్మహత్యల నుండి కాపాడుకోవడం కోసం నీళ్ల కోసం పార్టీలకతీతంగా ఉద్యమ ఉద్యమించి ఉమ్మడి జిల్లాను రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఓ పి డియర్ జిల్లా సహాయ కార్యదర్శి జి సి ప్రకాష్, ఐలు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వీరు, సతీష్ న్యాయవాదులు వెంకట రఘుకుమార్, మురళీకృష్ణ, అశోక్ కుమార్ రెడ్డి, సురేష్, విశ్వనాథ్, తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

# 650 -2 లో భూమిని కబ్జా చేసి దొంగ పట్టాలు సృష్టించారు

## - అక్కడ సాగే అక్రమ నిర్మాణాలకు వసతులు కల్పించొద్దు

## - మున్సిపల్ కమిషనర్, ట్రాన్స్కో ఏఈలకు సిపిఐ నాయకులు వినతి



**ధర్మవరం మేజర్ న్యూస్ :** ధర్మవరం పట్టణంలో సర్వే నంబర్ 650 -2 లోని భూమిని కాజేసి దొంగ పట్టాలు సృష్టించి అక్రమ నిర్మాణాలు కొనసాగిస్తున్నారని అటువంటి వారికి ప్రభుత్వపరంగా వసతులు కల్పించకుండా చర్యలు తీసుకోవాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు ఆధ్వర్యంలో ప్లంబర్స్ మరియు ఎలక్ట్రీషియన్స్ కార్మికులు మున్సిపల్ కమిషనర్, ట్రాన్స్కో జేఏలను కలిసి అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదు చేసి అక్కడ డోర్ నెంబర్ , ఇంటి పన్ను విద్యుత్ మీటరు వేయకుండా చర్యలు తీసుకోవాలని వారు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ముసుగు మధు మాట్లాడుతూ 650-2 సర్వే నంబర్లు ప్లంబర్ యూనియన్ ముసుగున కొందరు వ్యక్తులు రాజకీయ పార్టీలకు కుమ్మక్కై దొంగ పట్టాలు సృష్టించి ఆపై దౌర్జన్యకాండకు దిగుతున్నారన్నారు. దొంగ పట్టాలు సృష్టించుకుని మన కొనసాగించడం వల్ల అర్హులైన వందలాదిమంది ప్లంబర్స్ కు మొండి చేయి చూపారన్నారు. తమకు జరిగిన అన్యాయంపై ప్రశ్నిస్తే వారిపైనే దాడులు చేయడమే కాకుండా అక్రమ కేసులు బనాయించి హింసిస్తున్నారు అన్నారు. వారు చేస్తున్న అన్యాయం అక్రమాలు దౌర్జన్యాలపై ఇప్పటికే జిల్లా కలెక్టర్ ఆర్డిఓ పోలీసులకు సైతం ఫిర్యాదులు చేశామన్నారు. అక్కడ సృష్టించిన బోగస్పట్టాలపై నెల రోజులుగా ఉద్యమాలు చేపడుతున్న అధికారులు స్పందించకపోవడం విచారకరమన్నారు. వారికి తమరు ఇంటి టాక్స్, డోర్ నెంబరు, ఇచ్చే ముందుగా రెవెన్యూ కార్యాలయానికి ఎంక్వైరీ నిర్వహించిన తరువాతే పర్మిషన్ ఇవ్వాల్సిందిగా కోరుతూ భారత కమ్యూనిస్టు పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. అక్రమంగా కట్టిన కట్టడాలకు, కరెంటు మీటర్లు ఇవ్వకూడదని ధర్మవరం పట్టణంలో కరెంటు ఏఈ ని కలిసి నంబర్స్ మరియు ఎలక్ట్రిషన్ కార్మికులతో కలిసి వినతిపత్రం సమర్పించామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవికుమార్, పట్టణ సహాయ కార్యదర్శి, ఎర్రం శెట్టి రమణ, ప్లంబర్స్ అసోసియేషన్ నాయకులు అధ్యక్షులు గోవిందరాజు, కార్యదర్శి లక్ష్మీనారాయణ, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆంజనేయులు, తాజుద్దీన్, సురేంద్ర,నాగేంద్ర,శ్రీనివాసులు, దాదా పీర్, పాల్గొన్నారు.

# స్మార్ట్ మీటర్ల ఏర్పాటు ఉపసంహరించుకొని, ట్రూ ఆఫ్ చార్జీలు రద్దు చేయాలి : సిపిఎం



**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా పుట్టపర్తి తాసిల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో విద్యుత్ చార్జీల పెంపు స్మార్ట్ మీటర్లు ఏర్పాటును ఉపసంహరించుకోవాలని తాసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలియజేసి అనంతరం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎస్ వెంకటేష్ మాట్లాడుతూ ఇంధన సర్దుబాటు, ట్రూ ఆఫ్ చార్జీలను రద్దు చేయాలన్నారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ కొద్ది కాలంలోనే రెండుసార్లు విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో రూ.15,485 కోట్ల భారం ప్రజలపై వేసిందని. ఈ భారానికి గత ప్రభుత్వం కారణమని సాకులు చెబుతుందని ప్రతిపక్షంలో వున్నప్పుడు సర్దుబాటు చార్జీలను తీవ్రంగా వ్యతిరేకించిన తెలుగుదేశం, జనసేన నేతలు అధికారంలోకి వచ్చిన తర్వాత అదే విధానాన్ని కొనసాగిస్తుందని ప్రతి యూనిట్కు నెలకు రూ.1.46 నుండి రూ.1.65 అదనంగా చెల్లించాల్సి వస్తుందని 2024-25 సంవత్సరానికి సంబంధించి మరోసారి సర్దుబాటు చార్జీల భారం వేయడానికి ప్రతిపాదనలు సిద్ధంగా వున్నట్లు వార్తలు వస్తున్నాయ న్నారు. గత వైసిపి ప్రభుత్వం ఐదు సంవత్సారాల్లో వేల కోట్ల భారం వేయడమే కాకుండా కేంద్ర ప్రభుత్వ వినాశకర విద్యుత్ విధానాన్ని అమలు చేసింది. అందులో భాగంగా స్మార్ట్ మీటర్లు, వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఆదాని కంపెనీ ప్రయోజనాల కోసం సెక్ సంస్థతో చేసుకున్న ఒప్పందాలు రాష్ట్ర ప్రజలపై నిరంతరం విద్యుత్ భారాలు వేసే విధంగా వున్నాయి. వీటిని ప్రతిపక్షంలో వున్నప్పుడు ప్రశ్నించడమే కాకుండా స్మార్ట్ మీటర్లను పగులగొట్టమని తెలుగుదేశం నాయకులు ప్రజలకు పిలుపునిచ్చారు. అధికారంలోకి వచ్చిన తర్వాత అదే విధానాలు మరింత వేగంగా అమలు చేస్తున్నారు. వీటిని సిపిఎం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నదన్నారు. హిందూపురంలో 42 సంవత్సరాలుగా నడుస్తున్న ఫ్రీకాట్ బి మిల్లు పెరిగిన విద్యుత్ చార్జీల వల్ల మూతబడిందన్నారు.మోడీ ప్రభుత్వం తెచ్చిన రీ వ్యాంప్డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టర్ స్కీంలో భాగంగా వైఎస్ జగన్ సర్కారు విద్యుత్ కనెక్షన్లకు స్మార్ట్ ప్రీపెయిడ్ మీటర్లు బిగించడానికి నిర్ణయించింది. ఆ టెండర్లు కూడా షిరిడీ సాయి ఎలక్ట్రికల్స్ కంపెనీకి అప్పగించింది. దీనిపై ప్రస్తుత రాష్ట్ర ఆర్థికమంత్రి, మరో శాసనసభ్యుడు హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం కూడా దాఖలు చేశారు. ఇప్పుడు మాత్రం అదే విధానాన్ని అమలు చేస్తున్నారు. రాష్ట్రంలో 1.90కోట్ల మంది విద్యుత్ వినియోగదారులున్నారు. ప్రస్తుతం ప్రభుత్వ, పరిశ్రమ, వాణిజ్య విద్యుత్ వినియోగదారులకు ప్రీ పెయిడ్ మీటర్లను బిగిస్తున్నారు. త్వరలోనే 200 యూనిట్లు దాటిన గృహ వినియోగదారులకు కూడా ఈ మీటర్లను అమర్చనున్నారు. ఈ కొత్త మీటర్ల ధరను కూడా ప్రజలే భరించాలి. ఒకవైపు సర్దుబాటు, ట్రూ ఆఫ్ చార్జీలు మరోవైపు స్మార్ట్ మీటర్ల అదనపు భారం ప్రజలపై వేయడాన్ని తక్షణం ఉ పసంహరించకోవాలని డిమాండ్ చేశారు. వినాశకరమైన సెకి ఒప్పందాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలపై భారాలు ఉపసంహరించిన యెడల రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలను ఉధృతం చేస్తామన్న హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ కార్యదర్శి బ్యాల్ల అంజి, గంగాధర్, జిల్లా కోశాధికారి వెంకటేష్, సిద్దు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సర్దుబాటు ఛార్జీలు రద్దు చేయాలి..



కదిరి మేజర్ న్యూస్ : స్మార్ట్ మీటర్ల ఏర్పాటు ఉపసంహరించుకోవాలని కదిరి తాసిల్దార్ మురళీకృష్ణకి సిపిఎం నాయకులువినతి పత్రం అందజేశారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన ఈ కొద్ది కాలంలోనే రెండు సార్లు విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో రూ.15,485 కోట్ల భారం ప్రజలపై వేసింది. ఈ భారానికి గత ప్రభుత్వం కారణ మని సాకులు చెబు తుంది. ప్రతిపక్షంలో వున్నప్పుడు సర్దు బాటు చార్జీలను తీవ్రం గా విమర్చించిన తెలుగుదేశం, జనసేన నేతలు అధికారంలోకి వచ్చిన తర్వాత అదే విధానాన్ని కొనసాగిస్తుంది. ప్రతి యూని ట్కు నెలకు రూ.1.46 నుండి రూ.1.65 అదనంగా చెల్లించాల్సి వస్తుంది. 2024-25 సంవత్సరానికి సంబంధించి మరోసారి సర్దుబాటు చార్జీల భారం వేయడానికి ప్రతిపాదనలు సిద్ధంగా వున్నట్లు వార్తలు వస్తున్నాయి. గత వైసిపి ప్రభుత్వం ఐదు సంవత్సారాల్లో వేల కోట్ల భారం వేయడమే కాకుండా కేంద్ర ప్రభుత్వ వినాశకర విద్యుత్ విధానాన్ని అమలు చేసింది. అందులో భాగంగా స్మార్ట్ మీటర్లు, వ్యవసాయ పంపు సెట్లకు మీటర్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. కార్యక్రమంలో సిపిఎం నాయకులు బాబ్ జాన్, రామ్మోహన్, ముస్తాక్, సుధాకర్ రెడ్డి, నారాయణ, గంగప్ప, ఆంజనే యులు, ఉదయ్, సుధాకర్ పాల్గొన్నారు.



## జిల్లా కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపిన దళిత సంఘాల నాయకులు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధ్యక్షతన ఇటీవల జరిగిన జిల్లా కలెక్టర్ల సదస్సులో అనంతపురం జిల్లా తలసరి ఆదాయం పెంపు, హార్టికల్చర్ అభివృద్ధి చేసే విధంగా ప్రణాళికలను, జిల్లా పరిస్థితులను రాష్ట్ర స్థాయి సదస్సులో వివరించి జిల్లాకు విచ్చేసిన కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ను బుధవారం ఆయన కార్యాలయంలో జిల్లా దళిత సంఘాల నాయకులు కలిసి పుష్పగుచ్చాలు అందజేసి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అనంతపురం జిల్లా సమగ్ర అభివృద్ధికి, రైతుల అభ్యున్నతికి, ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు.ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ బాధితులకు పరిహారం, ఉద్యోగాలు, ఇంటి స్థలాలు సకాలంలో అందజేసినందుకు కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు నేరమెట్ల ఎల్లన్న ,అప్ప రాష్ట్ర కోఆర్డినేటర్ బంగి ఓబులపతి, మాదిగ విద్యార్థి నాయకులు నగేష్, కురుగుంట గోవిందు, దళిత మోర్చా శాంతి కుమార్ , అప్ప కమిటీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు వెంకీ, విద్యార్థి నాయకులు ఎస్సీ ,ఎస్టీ ఫోరం జిల్లా నాయకులు బళ్లారి ఎర్రిస్వామి, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యాన రైతుల రాష్ట్ర సదస్సు జయప్రదం చేయండి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఏప్రిల్ 8న అనంతపురం జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న ఉద్యాన రైతుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి సీ. మల్లికార్జున పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని నిరం రాజశేఖర్ రెడ్డి భవన్లో ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 8న ఉద్యాన రైతుల రాష్ట్ర సదస్సుకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ , సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామక్రిష్ణ , ఏఐకేఎస్ జాతీయ ఉపాధ్యక్షులు ప్రస్తుత ఎంపీ సంతోష్ కుమార్ , రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, అనంతపురం ఎంపీ అంభికా లక్ష్మి నారాయణ ,రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కె వి వి ప్రసాద్ , సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి. జగదీష్ , సిపిఐ జిల్లా కార్యదర్శి సి. జాఫర్ , రాష్ట్ర రైతు సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులు ఏ. కాటమయ్య, జిల్లా పండ్ల తోటల రైతు సంఘం అధ్యక్షులు అనంతరాముడు హాజరవుతారని తెలిపారు.
రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యాన రైతుల సమస్యలను చర్చించేందుకు అన్ని జిల్లాలనుండి రైతులు ఈ సదస్సుకు హాజరు కానున్నారు. సమస్యల పరిష్కారం దిశగా సదస్సులో తీర్మానించే అంశాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తేవాల్సి ఉందని తెలిపారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పి. రామక్రిష్ణ, బండి రామక్రిష్ణ, నాయకులు వి. కె. కృష్ణుడు, జి. దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు

## అంకుర్ రకం మొక్కజొన్న విత్తనాలతో రైతులకు అధిక దిగుబడులు..

**– అంకుర్ సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ హై భాస్కర్ మొక్కజొన్న.**

**– రీజినల్ మేనేజర్ మనోజ్ రాజ్ , సేల్స్ మేనేజర్ రామకృష్ణ.**

మడకశిర, మేజర్ న్యూస్ : రైతులు నాణ్యమైన అంకుర్ రకానికి చెందిన మొక్కజొన్న విత్తనాలను వాడడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చునని రీజనల్ మేనేజర్ మనోజ్ రాజ్ తెలిపారు.. మండల పరిధిలోని మరువ పల్లి, అచ్చంపల్లి గ్రామాల రైతులతో వారు శుక్రవారం సమావేశం ఏర్పాటు చేసి, అంకుర్ మొక్కజొన్న విత్తనాలపై రైతులకు వారు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మనోజ్ రాజ్ మాట్లాడుతూ, అంకుర్ రకానికి చెందిన మొక్కజొన్న తెగుళ్లను తట్టుకొని, రైతు ఆశించిన మేర దిగుబడి కన్నా ఇంకా ఎక్కువ దిగుబడి వస్తుందన్నారు. తద్వారా రైతు అధిక ఆదాయాన్ని పొందవచ్చునని వారు తెలిపారు. అనంతరం ఈ కార్యక్రమంలో భాగంగా మరువ పల్లి గ్రామానికి చెందిన రైతు ఉమేష్ సాగుచేసిన అంకుర్ రకానికి చెందిన మొక్కజొన్న పంట బాగా దిగుబడి రావడంతో రైతు ఉమేష్ ను వారు శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా రైతులు అంకుర్ సీడ్స్ మొక్కజొన్న పంటలను సాగు చేసి , వారి అనుభవాలను సమావేశంలో పంచుకున్నారు ..ఈ కార్యక్రమంలో అంకుర్ సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సేల్స్ మేనేజర్ మనోజ్ రాజ్ , సేల్స్ మేనేజర్ రామకృష్ణ, ఫీల్డ్ ఆఫీసర్ విష్ణువర్ధన్ రెడ్డి , , వ్యవసాయ రైతులు తదితరులు పాల్గొన్నారు.



## వ్యాపారుల అవతారం ఎత్తిన ఉపాధ్యాయులు..

పరిగి మేజర్ న్యూస్:సార్ వస్తారు వస్తారూ.. విధి నిర్వహణ లో ఉత్తమ ఉపాధ్యాయునిగా కనిపిస్తున్నడు సారు చూడడానికి చాలా అమాయకుడిగా కనిపిస్తాడు. నటనలో కమలహాసన్ ను మించి పోతున్నాడు. చిత్ర రంగంలో రకరకాల వేషాలతో ఆ సినీ హీరో అక్కడ ప్రేక్షకులను మెప్పిస్తుంటే ఈ కథనంలోని మన ప్రధాన ఉపాధ్యాయుడు చైర్మన్ ఇద్దరు కలిసి నాడు- నేడు లో స్కూల్ ఐరెన్ కంబిని అమ్మేశారు. వివరాల్లోకి వెళితే పరిగి మండలం బిందునగర్ రోడ్డు పక్కనే ఎంపిపి స్కూల్ ఉంది దానికి కర్త కర్మ క్రియ ప్రధానోపాధ్యాయులు రుతుపూర్ణరెడ్డి. ఈ పాఠశాలకు నాడు నేడు లో అభివృద్ధి కొరకు అక్కడకు తరలించిన ఐరన్ (ఇనుప కడ్డీలు) 465కేజీలు ఐరెన్ శుక్రవారం మధ్యాహ్నం ప్రధానోపాధ్యాయులు ఎస్ఎంసి చైర్మన్ రామకృష్ణ ఇద్దరు కలిసి ఉన్నతాధికారులకు సమాచారం అందించకుండా కేజీ 40రూపాయలతో మాట్లాడి అమ్మేశారు. విషయం కాస్త గ్రామస్తులు ట్రాక్టర్ ద్వారా తరలిస్తున్న దృశ్యాన్ని చూడడంతో పాత్రికేయులకు సమాచారాన్ని అందించారు దీని మీద ఉపాధ్యాయులను వివరణ కోరగా స్కూల్లో కర్ణాటక మద్యం సేవిస్తున్నారు ఇంతకుముందు ఇక్కడి నుంచి గ్రామస్తులు కాంబిని తీసుకొని పోతున్నారు ఆరు నేలల నుంచి ఇక్కడ ఉంది వైట్ తగ్గిపోతుంది అందుకే ఎంఈఓ అనుమతి తీసుకొని వేరే వాళ్ళకి అమ్మేశాము అని తెలియజేశారు. ఎంఈఓ లక్ష్మీదేవి ఎంఈఓ 2 శేషాచలం ని వివరణ కోరగా ఇనుప కడ్డీలను అమ్మిన విషయం మా దృష్టికి రాలేదు అని తెలిపారు. ఇందులో ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే ఎంఈఓ-2 ఉపాధ్యాయునికి కాల్ చేసి పేపర్ కు రాకుండా చూసుకోండి అని హెచ్చరించినట్లు ఓ ఉపాధ్యాయులు చరవాణి ద్వారా పాత్రికేయులకు తెలిపారు. మండలంలో 40 పాఠశాలలో అభివృద్ధి కొరకు గత ప్రభుత్వం హయామంలో నాడు



నేడు పాఠశాలల్లో అభివృద్ధి కొరకు తరలించిన మెటీరియల్ కొద్దిగా పాఠశాలలోనే మిగిలిపోయింది. ఏ పాఠశాలలో అయినా మెటీరియల్ తక్కువ పడినప్పుడు స్కూల్ నుంచి మరొక స్కూల్ కు తరలిస్తూ అడ్జస్ట్మెంట్ చేస్తారు. అయితే మరి ఈ ఉపాధ్యాయులు చేసిన పనితీరు అందర్నీ ఆశ్చర్యానికి గురిచేస్తుంది.ఎక్కడైనా సమస్య ఉందని తెలిస్తే వెంటనే వెళ్లి సమస్యను పరిష్కరించే అధికారులను చూసి ఉంటాము. లేదా ఫలానా చోట సమస్య ఉందని సమస్యను పరిష్కరించాలని ఎవరైనా కోరితే వెళ్లి సమస్యను తీర్చే అధికారులను చూసి ఉంటాము. కానీ ఇక్కడ మాత్రం వ్యాపారస్తులుగా మారిపోయిన ఉపాధ్యాయులు చేసిన పనిని ఆధారాలతో అధికారుల ముందు పెట్టినా చర్యలు తీసుకోవడానికి వెనకడుగు వేస్తూ సంబంధిత వ్యక్తినే వెనకేసుకుంటూ వస్తున్నారు. ఇది ఇక్కడ జరుగుతున్న తంతు. ఉన్నతాధికారులు ఈ విషయంపై విచారణ జరిపించి తగిన చర్యలు తీసుకోవాలి అని ఎంపీటీసీ మారుతి రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

## ట్రేడ్ యూనియన్‌ను బలోపేతం చేయండి

**– వైసీపీ ట్రేడ్ యూనియన్ ఆవిర్భావ దినోత్సవంలో అనంత వెంకటరామిరెడ్డి**

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్** :వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి అనుబంధంగా ట్రేడ్ యూనియన్‌ను బలోపేతం చేసి శ్రామికుల పక్షాన పోరాటం చేయాలని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పిలుపునిచ్చారు. వైసీపీ జిల్లా కార్యాలయం వద్ద వైసీపీ ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఓబిరెడ్డి ఆధ్వర్యంలో ట్రేడ్ యూనియన్ ఆవిర్భావ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి అనంత వెంకటరామిరెడ్డి నివాళి అర్పించారు. ఆ తర్వాత కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్‌సీపీ అనే మన పార్టీలోని 'ఎస్' అనే అక్షరం శ్రామికులను సూచిస్తుందన్నారు. ట్రేడ్ యూనియన్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేశారు. వైసీపీ ఆవిర్భావం తర్వాత ట్రేడ్ యూనియన్ ఎన్నో పోరాటాలు చేసిందని గుర్తు చేశారు. ట్రేడ్ యూనియన్ తొలి అధ్యక్షుడుగా పని చేసి ఆదినారాయణరెడ్డి భౌతికంగా ఇప్పుడు లేకపోవడం బాధాకరమంటూ ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. ఆ తర్వాత అధ్యక్షుడుగా కొర్రపాడు హుసేన్‌పీరా పని చేశారని, కొత్తగా నియమితులైన ఓబిరెడ్డి కూడా మరింత ఉత్సాహంగా పని చేసి కార్మికులకు అండగా ఉండాలన్నారు. వైసీపీ ప్రతిపక్షంలో ఉండగా



కార్మికుల కోసం అనేక పోరాటాలు చేసిందని, ఆ తర్వాత వైఎస్ జగన్ సీఎం అయ్యాక కార్మిక లోకానికి అండగా నిలిచామన్నారు. జగన్ సీఎంగా ఉన్న సమయంలోనే ఆశ వర్కర్లకు రూ.3 వేల నుంచి రూ.10 వేలు చేశామని, ఒకే సారి వేతనాన్ని 300 శాతం పెంచిన ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదని తెలిపారు. ఔట్ సోర్సింగ్ కార్మికుల కోసం ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేశామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏ వర్గానికీ మంచి చేయడం లేదన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తూనే ట్రేడ్ యూనియన్‌ను మరింతగా బలోపేతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, ట్రేడ్ యూనియన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పాస్టర్ ప్రవీణ్ అనుమానాస్పద మృతిపై విచారణ జరపాలి

**– డిమాండ్ చేసిన పాస్టర్స్ అసోసియేషన్**

రాయదుర్గం, మేజర్ న్యూస్: ప్రముఖ పాస్టర్ ప్రవీణ్ కుమార్ పగడాల మృతి చెందిన విధానం అనుమానాస్పదంగా ఉందని . సమగ్ర విచారణ జరిపి ముద్దాయిలెవరో తేల్చాలని రాయదుర్గం పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనమానాస్పద పాస్టర్ మృతిని నిరసిస్తూ వారు శుక్రవారం స్థానిక ఆర్ అండ్ బీ అతిథి గృహం నుండి ర్యాలీగా తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి తహసీల్దార్ నాగరాజుకు వినతి పత్రం అందజేశారు. సాయంత్రం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులకు కూడా వారు వినతి పత్రం అందజేసి, ప్రవీణ్ పగడాల మృతిపై విచారణ చేయించేలా ప్రభుత్వానికి నివేదించాలని వారు ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ శామ్యూల్, కిరణ్ కుమార్, రవిచంద్రశేఖర్, హనోక్, పౌల్, సత్యరాజ్, థామస్, శివన్న, శైలాస్ తో పాటు క్రైస్తవ పెద్దలు పాల్గొన్నారు.



## ఈ కేవైసీ గడువును పెంచాలి

**– జిల్లా కలెక్టర్ కు వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం నాయకుల విజ్ఞప్తి**

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : రేషన్ కార్డులకు ఈకేవైసీ గడువు ను పొడిగించాలని జిల్లా కలెక్టర్ డా. వినోద్ కుమార్ కు వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం నాయకులు శుక్రవారం జిల్లా కలెక్టరు వనతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వైయస్సార్ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో రేషన్ కార్డులకు ఈ కేవైసీ గడువు ఈనెల 31 తో ఆఖరి తేదీ ప్రకటించడంతో జిల్లాలో వేలాది మంది విద్యార్థులు చదువు నిమిత్తం హాస్టల్స్, పరీక్షలు ఉండడంతో వేలి ముద్రలు వేయలేకపోతున్నారన్నారు. గడువు ఇంకా రెండు రోజులు ఉండడంతో వారు ఈ కేవైసీ లో పాల్గొనే అవకాశాన్ని కోల్పోతున్నారని తద్వారా రేషన్ కార్డు ఈ కేవైసీ లేని కారణంగా భవిష్యత్తులో ప్రభుత్వ పథకాలు ముఖ్యంగా ఫీజు రియంబర్స్మెంట్,తల్లికి వందనం,స్కాలర్షిప్లు లాంటి వాటికి దూరమవుతారని విద్యార్థులు నష్టపోయి విద్య అవలంబించడానికి దూరమవుతారన్నారు. వసతి గృహాలలో ఉన్న విద్యార్థులకు సచివాలయ సిబ్బంది లేదా, రేషన్ డీలర్లతో గాని ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి వారి వసతి గృహాలకు ఈకేవైసీ వేలిముద్ర వేయించాలని కలెక్టర్ ని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ విద్యార్థి విభాగం నగర అధ్యక్షుడు కైలాష్,వెంకట్,నిశాంత్ రెడ్డి,వంశీ నాయుడు, నారాయణరెడ్డి,సాకే మురళి, మహేష్ రెడ్డి,సూర్య,శేఖర్,ధర్మ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంటిమద్ది ఓబులేష్‌కు సన్మానం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఎస్సీ వర్గీకరణ, మాదిగలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిజాయితీగా 30 ఏళ్లుగా అలుపెరుగని పోరాటాలు చేస్తున్న ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంటిమద్ది ఓబులేసుకు శుక్రవారం విజయవాడ ప్రెస్ క్లబ్లో జరిగిన సమావేశంలో దళిత సంఘాల నాయకులు పూలమాలలు వేసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాదిగ సంఘాల అధ్యక్షులు పేరుపోగు వెంకటేశ్వరరావు , పొనుగోటి కృపాకర్ , ఉసురుపాటి బ్రహ్మయ్య, గురివింద పల్లి చిట్టిబాబు తదితర రాష్ట్ర అధ్యక్షులు కుంటిమద్ది ఓబులేష్ ను ఘనంగా సన్మానించారు.

## స్మార్ట్ మీటర్లు ఉపసంహరించుకోవాలి – సీపీఎం



పామిడి, మేజర్ న్యూస్: రాష్ట్రం ప్రభుత్వం స్మార్ట్ మీటర్లును ఉపసంహరించుకోవాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం లో శుక్రవారం సీపీఎం నాయకులు తహసీల్దార్ శ్రీధరమూర్తికి వినతిపత్రం అందజేశారు. స్మార్ట్ మీటర్లు, ట్రూ ఆఫ్ ఛార్జీల విధానాలను రద్దు చేయాలని సీపీఎం సీనియర్ నాయకులు అనిమిరెడ్డి పేర్కొన్నారు. గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం ప్రజ లపై రూ.32,166కోట్లు భారం వేసిందన్నారు. అలాగే ట్రూ ఆఫ్ ఛార్జీలు, సర్దుబాటు ఛార్జీల పేరుతో మరో రూ.17,137 కోట్లు భారం వేసిందన్నారు. ఇదే తప్పిదాన్ని రాష్ట్ర ప్రభుత్వం మరోసారి ప్రజలపై భారం మోపాలని ప్రయత్నిచడం సబబుకా దన్నారు. ఈ స్మార్ట్ మీటర్ల వల్ల మీటర్ల తయారీ పరిశ్రమలకు, సాఫ్ట్వేర్ కంపెనీ లకు లబ్ధి చేకూరడం తప్ప ప్రజలకు ఒరిగిందేమీలేదని దుయ్యబట్టారు. ఈ కార్యక్ర మంలో సీపీఎం మండల కార్యదర్శి మల్లేష్, నాయియకులు ఈశ్వరయ్య, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జై భీమ్ సేన ర్యాలీని జయప్రదం చేయండి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏప్రిల్ 14న కళ్యాణ దుర్గం పట్టణంలో నిర్వహిస్తున్న జై భీమ్ సేన ర్యాలీని విజయవంతం చేయాలని దళిత నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని తహశీ సిల్దార్ కార్యాలయంలో జై భీమ్ సేన కరపత్రాలను తహసిల్దార్ భాస్కర్ బాబు ఆవిష్కరించారు. నాయకులు మాట్లాడుతూదేశంలో కుల విపక్షతతో అణగారిన వర్గాల ప్రజలను అణచివేయబడుతున్న తరుణంలో మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కుల వివక్షత ను నిర్మూలించుటకు అన్ని వర్గాల ప్రజలు స్వేచ్ఛ సమానత్వంతో జీవించాలనే ఆకాంక్షతో నిస్వార్ధంగా రాజ్యాంగాన్ని రచించారని కొనియాడారు. అంతటి గొప్ప మేధావి, లౌకిక వేత్త, బిఆర్ అంబేద్కర్ 135వ జయంతిని ఘనంగా పురస్కరించుకొని కళ్యాణదుర్గం టీ సర్కిల్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు జై భీమ్ సేన ర్యాలీ నిర్వహిస్తు ఘన నివాళులు అర్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎస్సీ ,ఎస్టీ, బీసీ, మైనారిటీ అన్ని వర్గాల ప్రజలందరు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చాపిరి నాగరాజు, మహాలింగ, బొమ్మన్న, బెరిలా రవి ,కళ్యాణ్ , ఛనమల్ల , జగదీష్ ,మారెప్ప, శివరాజ్ తిమ్మరాజు తిప్పయ్య గురుమూర్తి ,రాజు, మల్లేష్, పాల్గొన్నారు.



## పట్టణాల్లో ఆస్తి పన్ను పెంపును విరమించుకోవాలి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ పట్టణ పౌర సమాఖ్య, టాక్స్ పేయర్స్ అసోసియేషన్, రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పౌర, ప్రజాసంఘాల రౌండ్ టేబుల్ సమావేశం శుక్రవారం నగరంలో నిర్వహించారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన డా. ముచ్చుకోట సురేష్ బాబు మాట్లాడుతూ ఏరు దాటేంత వరకు ఓడ మల్లన్న ఏరు దాటిన తరువాత బోడి మల్లన్న అన్న చందంగా ఉంది కూటమి ప్రభుత్వ ధోరణి ఉందన్నారు. మారింది ప్రభుత్వం కానీ పనితీరు కాదని ప్రజలు గ్రహిస్తున్నారని ఆయన అన్నారు. గత సంవత్సరం ఎన్నికల ప్రచారంలో భాగంగా గత ప్రభుత్వం తీసుకున్న ప్రజాకంఠక నిర్ణయాలు పూర్తిగా తొలగిస్తామని హామీ ఇచ్చారు.పట్టణాలలో ఇంటి పన్ను (ఆస్తి పన్ను) పెంపు ఆపకుండా అదే జీవో అమలు చేస్తున్నారు. హామీని నిలబెట్టుకోకుండా తుంగలో తొక్కారన్నారు. ఆస్తి పన్నుపై 24% వడ్డీ వసూలు చేయడం దుర్మార్గం అన్నారు. పన్నుల భారాల పెంపుతో గత ప్రభుత్వాన్ని ప్రజలు గద్దె దించారు. ప్రజల తీర్పుని గుర్తించి ఇంటి పన్ను భారం తగ్గించాలన్నారు. స్థానిక సంస్థలకు నిధులు ఇవ్వకుండా, సౌకర్యాలపై దృష్టి పెట్టకుండా సంవత్సర కాలంగా కాలం వెలిబుచ్చుతున్నారన్నారు. పాత బకాయిలతో సహా ఆస్తిపన్ను చెల్లించటానికి వడ్డీ రద్దు చేస్తూ, మే నెలాఖరులోపు చెల్లించుకునే



అవకాశం కల్పిస్తూ తాజా ఆదేశాలు ఇవ్వాలని రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి బాయినేని నాగేంద్ర ప్రసాద్, ఆర్ఈఎఫ్ అధ్యక్షులు డా. హెచ్. రామచంద్ర, రాజ్యాంగ పరిరక్షణ వేదిక యువ నాయకులు జీ. ఉజ్వల్ తదితరులు సమావేశంలో మాట్లాడారు. పన్నుల పెంపుపై స్థానిక ప్రజా ప్రతినిధులకు వినతి పత్రాలు అందజేయనున్నట్లు నాయకులు తెలిపారు. ప్రజలలో చైతన్యం కలిగించటానికి ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని నిర్వాసితుల సంక్షేమ సంఘం నాయకులు కోరారు. ప్రభుత్వం స్పందించకపోతే ఏప్రిల్ 9వ తేదీన విజయవాడ ధర్నా చౌక్ లో ధర్నా నిర్వహిస్తామని తెలియజేశారు.

## ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన ప్రవీణ్ రెడ్డి

పరిగి మేజర్ న్యూస్:పరిగి మండలం కోడిగేనహళ్ళి నూరని జామియా మసీదులో తెలుగుదేశం పార్టీ తెలుగు యువత జిల్లా కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో కూటమి ప్రభుత్వం సీనియర్ నాయకులు వెంకటేశ్వర రావు కొడిగేనహళ్లి పంచాయతీ కార్యదర్శి అరుణ పాల్గొన్నారు. ముస్లిం మత పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు ఫలహారాలు తినిపించి ఉప వాస దీక్ష విడిపించారు. సర్వమత సారం ఒక్కటేనని, మనుషులంతా సోదర భావంతో ఉండాలన్నారు. అనంతరం ముస్లింలను ఉద్దేశించి వెంకటేశ్వరరావు ప్రసంగించారు. పేదరికంలో ఉన్న ముస్లింలను పైకి తీసుకువస్తాం. ముస్లింలకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుంది తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ ముస్లింలతో టీడీపీకి బలమైన అనుబంధం ఉంది.రాష్ట్రంలో ముస్లింలకు మేలు జరిగింది టీడీపీ హయాంలోనే, మొట్టమొదటిసారి ఫైనాన్స్ కార్పొరేషన్ను ఎన్టీఆర్ ఏర్పాటు చేశారు. రాష్ట్రంలోనే ఉర్దూను రెండో భాషగా చేశాం. హైదరాబాద్ నుంచి మక్కాకు వెళ్లేందుకు హజ్ భవనం నిర్మించాం. వక్ఫ్ బోర్డు ఆస్తుల రక్షణకు టీడీపీ కషి చేసింది. ఉమ్మడి రాష్ట్రంలో



హైదరాబాద్లో, విభజన తర్వాత కర్నూలులో ఉర్దూ యూనివర్సిటీని ఏర్పాటు చేశాం. కడపలో హజ్హౌస్ నిర్మించాం. విజయవాడలో నిర్మించతలపెడితే గత ప్రభుత్వం నిలిపేసింది. 2014-2019 మధ్య రూ. 163 కోట్లతో 32,722 మంది మైనార్టీ వధువులకు దుల్హన్ సాయం అందించాం అని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఎస్ఎన్ గోవింద్ రెడ్డి మారుతి ప్రసాద్ మహేశ్వర్ సాయి అడివాన్న ప్రదీప్ రెడ్డి తిలక్ రఘు బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## చిన్న వయస్సులో క్యాన్సర్ వ్యాధితో మృతి బాధాకరం

**– టీడీపీ కార్యకర్త రాజశేఖర్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి**

కొత్తచెరువు మేజర్ న్యూస్ : చిన్న వయసులో క్యాన్సర్ వ్యాధి తో టీడీపీ కార్యకర్త రాజశేఖర్ మృతి చెందడం అత్యంత బాధాకరమని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తచెరువు మండలం మరవకుంటపల్లిలో క్యాన్సర్ వ్యాధితో మృతి చెందిన రాజశేఖర్ (27)మరణ వార్త తెలుసు కున్న మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి హుటా హుటిన శుక్రవారం ఆ గ్రామానికి విచ్చేసి ఆ కుటుంబాన్ని పరామర్శించారు. శోకసంద్రం లో ఉన్న మృతుని భార్య స్రవంతి ,తల్లి రమణమ్మ సోదరుడు ముత్యాలు ,ఆ కుటుంబ సభ్యులను మాజీ మంత్రి ఓదార్చారు. మృతునికి 5 నెల చిన్నారి ఉండడంతో అక్కడున్న ప్రతి ఒక్కరికీ కంట తడి పెట్టించింది. ఇంత చిన్న వయస్సులో క్యాన్సర్ వ్యాధితో రాజశేఖర్ మృతి చెందడం అత్యంత బాధాకరమని ,ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. రాజశేఖర్ టీడీపీకి ఎనలేని సేవ చేశారని ,ఆ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మృతుడు రాజశేఖర్ భార్య స్రవంతి కి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కొంత ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి వెంట టిడిపి సీనియర్ నాయకులు శ్రీనివాసులు కొత్తచెరువు పట్టణ కన్వీనర్ వలిపి శ్రీనివాసులు ,మీర్జాపురం గోపాల్ రెడ్డి మరవకుంటపల్లి మాజీ సర్పంచ్ రమేష్ రెడ్డి ,సింగల్ విండో మాజీ అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి,నాయుడు , టిడిపి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



### కొత్త చెరువులో టీడీపీ మహిళా కార్యకర్త భాగ్యలక్ష్మిని పరామర్శించిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి

కొత్తచెరువు మండల కేంద్రంలోని టిడిపి మహిళా కార్యకర్త ఇటీవల అనారోగ్యానికి గురై వైద్య చికిత్సలు చేసుకొని విశ్రాంతి తీసుకుంటున్న భాగ్యలక్ష్మినీ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పరామర్శించారు. ఇటీవల అనారోగ్యానికి గురై ఆపరేషన్ చేయించుకుని ఇంటి వద్ద శాంతి తీసుకుంటున్న భాగ్యలక్ష్మి శుక్రవారం మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పరామర్శించి ధైర్యం చెప్పారు. త్వరగా కోలుకుని ఆరోగ్యకరంగా జీవితం గడపాలని మాజీ మంత్రి ఆకాంక్షించారు. మాజీ మంత్రి తో పాటు టీడీపీ సీనియర్ నాయకులు సాలక్క గారి శ్రీనివాసులు, పట్టణ టిడిపి కన్వీనర్ వలిపి శ్రీనివాసులు, నాయుడు , అమ్మినేని లోకేష్ తదితరులు పాల్గొన్నారు.